www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 251 శుక్రవారం, జూన్ 05, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- వర్షాభావంపై సన్నద్ధం చేయండి
- వ్యవసాయాధికారులకు మంత్రి తుమ్మల సూచన




# పాలమూరు ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

- పలు ప్రాజెక్టులను ఏరియల్ సర్వే చేసిన సిఎం
- ప్రాజెక్టుల స్థితిగుతలపై అధికారులతో ఆరా






**మహబూబ్‌నగర్,జూన్ 4 :**ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోమశిలలో ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మిగతా2లో...



## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

- నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు
- రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం
- సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్ 4 :**మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేట మిగతా2లో...



## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

- కెఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు
- ఆస్తి, ప్రాణనష్టంపై అందని వివరాలు
- రంగంలోకి దిగిన ఫైర్ ఇంజన్లు, పోలీసులు
- అమీర్‌పేట-ఎస్సార్ నగర్ మధ్య ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

**హైదరాబాద్,జూన్ 4 :** హైదరాబాద్ అమీర్‌పేటలో గురువారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ - 1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మిగతా2లో...

## కేరళను తాకినా నైరుతి రుతుపవనం


- మరో వారం రోజుల్లో తెలంగాణకు రాక



**తిరువనంతపురం,జూన్ 4 :** ఇంతకాలం మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమనం కలి గించేలా చల్లని కబురు వచ్చేసింది. కేరళకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. దాంతో కేరళ తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు మిగతా2లో...

## ఇండియా కూటమికి బీటలు

- 8వ తేదీ ఇండీ కూటమిని బహిష్కరించిన డిఎంకె
- హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల



**న్యూఢిల్లీ,జూన్ 4 :**అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళ నాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణా మాల నేపథ్యంలో ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇందులో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా2లో...

## ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలి

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి డిమాండ్





## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

- ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం
- అఖిలపక్ష భేటీలో కమిటీ చైర్మన్ కేశవరావు




**హైదరాబాద్,జూన్ 4 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమ కారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని మిగతా2లో...





## సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు

- గాంధీ ఆస్పత్రికి తరలింపు

**హైదరాబాద్,జూన్ 4 :** శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. గురువారం సూడాన్ నుంచి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి.. ఎయిర్‌పోర్టులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిగతా2లో...

## ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో మరో విషాదం

- ఒకే కుటుంబానికి చెందిన 8మంది దుర్మరణం




## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్

ఎయిర్ పోర్టుకు 1580 ఎకరాలు ఇవ్వడానికి సిద్ధమైన రాష్ట్ర సర్కార్ 2లో

శుక్రవారం,
జూన్ 05, 2026
పీపుల్స్ న్యూస్



# ఇండియా కూటమికి బీటలు

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఇండియా కూటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది.

జూన్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కూటమి సమావేశానికి హాజరు కావాలని ఆ పార్టీ భాగస్వామ్య కూటమిల నుంచి డీఎంకేకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ.. హాజరు కాకూడదని డీఎంకే అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై డీఎంకే శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వచ్చింది. తమ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని క్షమించేది లేదంటూ డీఎంకే ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా డీఎంకే గుర్తు చేసింది. నీట్, ఒకే దేశం-ఒకే సారి ఎన్నికలు, వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. కూటమితో భేటీకి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీల పోరాటాలకు మద్దతు ఇస్తామని డీఎంకే ప్రకటించింది. దీంతో డీఎంకే - కాంగ్రెస్ బంధంలో వివాదం ముదిరినట్లు అయింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమికి డీఎంకే భారీ షాక్ ఇచ్చినట్లు అయింది.

# ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో మరో విషాదం

**న్యూఢిల్లీ,జూన్ 4**

దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లో గల ఫ్లోరిష్ స్టే రెస్టారెంట్‌లో బుధవారం ఉదయం జరిగిన ఘోర అగ్ని ప్రమాదం ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతిచెందడం తీవ్ర విషాదాన్ని నింపింది.గురుగ్రామ్‌లోని సెక్టార్ 46కు చెందిన వివేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్.. మ్యాక్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన తండ్రిని పరామర్శించేందుకు ఢిల్లీ వెళ్లారు. ఆయనతో పాటు తల్లి ప్రేమ్ లత, భార్య తర్జనీ అగర్వాల్, ఇద్దరు కుమార్తెలు జివిషా, వారియా, మరో ముగ్గురు బంధువులూ ఉన్నారు. వీరంతా బస చేసేందుకు.. ప్రమాదానికి గురైన ఫ్లోరిష్ స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్‌లో 2 గదులను బుక్ చేసుకున్నారు. వీరు అల్పాహారం తీసుకుంటుండగా ఒక్కసారిగా ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ కుటుంబంలో ప్రాణాలతో మిగిలిన ఏకైక వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వివేక్ అగర్వాల్ తండ్రి రాధేశ్యామ్ అగర్వాల్(80) మాత్రమే. ఒకే కుటుంబంలోని 8 మంది మరణించడంతో గురుగ్రామ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా.. డీఎన్ఏ టెస్టుల అనంతరం బంధువులకు మృతదేహాలను అప్పగిస్తామని అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 8:30 గంటలకు ఆ రెస్టారెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇరుకైన భవనం కావడంతో వేగంగా మంటలు వ్యాపించాయి. ఎంట్రీ, ఎగ్జిట్ ఒకేచోట ఉండటంతో అందులో ఉన్నవారు తప్పించుకునేందుకు వీలులేకుండా పోయింది. ప్రమాద సమయంలో అందులో సుమారు 40 మంది ఉన్నట్టు సమాచారం. వారిలో 21 మంది చనిపోగా.. కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు కిటికీలు, భవనం పైనుంచి దూకి తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో విదేశీయులే ఎక్కువ మంది ఉన్నట్టు తెలుస్తోంది. వీరంతా సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా నుంచి చికిత్స కోసం అక్కడికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఢిల్లీ ప్రభుత్వం బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద ఆ హోటల్‌కు లైసెన్స్ మంజూరు చేసింది. దీని ప్రకారం.. ఆ ప్రాపర్టీలో 6 గదులకే అనుమతి ఉండగా.. బేస్‌మెంట్‌లోని కొన్ని గదులతోపాటు మొత్తం 25 గదులతో ఆ రెస్టారెంట్‌ను నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది.

# పాలమూరు ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగా ఏరియల్ సర్వే నిర్వహించారు. ముఖ్యమంత్రి , మంత్రుల బృందం పాలమూరు జిల్లాలోని పలు ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ఆకాశ మార్గం ద్వారా క్షుణ్ణంగా పరిశీలించింది. ముఖ్యంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు, కృష్ణా-భీమా నదులపై ప్రతిపాదించిన నూతన బ్యారేజీల స్థలాలు, , జూరాల ప్రాజెక్టు డ్యామ్‌ను సీఎం రేవంత్ రెడ్డి వీక్షించారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులు, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గ పరిధిలోని కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ పథకంలో అత్యంత కీలకమైన కాత్రేవుపల్లి పంప్ హౌస్ వద్ద జరుగుతున్న పనుల నిర్మాణ శైలిని, పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వీక్షించారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఈ ప్రాజెక్టు ఎంతో కీలకం కానుండటంతో దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రుల బృందం కూడా ప్రాజెక్టుల వారీగా ఉన్న అడ్డంకులను తొలగించి, పనులను త్వరగా ముగించాలని అధికారులకు సూచించింది.

# మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసే అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.ఏసీబీ ట్రాప్ అయిన అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్ల రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు.÷-రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ పక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.




# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్

**ఆదిలాబాద్,జూన్ 4** ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది . ఎయిర్ పోర్టుకు 1580 ఎకరాలు ఇవ్వడానికి సిద్దమైన రాష్ట్ర సర్కార్ ప్రతిపాదన లేఖను రక్షణ శాఖ జాయింట్ సెక్రెటరీ మహంతికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లేఖ పట్ల సానుకూలత తెలిపింది కేంద్రం. రక్షణ శాఖ చెందిన 400 ఎకరాలు, ప్రభుత్వం ఇచ్చే1580 ఎకరాలు కలిపి1980 ఎకరాల్లో ఎయిర్ ఫోర్స్ స్టేషన్, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సానుకూలంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. కేంద్రం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై సానుకూలంగా ఉన్న ప్రధాని మోడీ, సీఎం రేవంత్ కు ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు వేగంగా వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. భవనంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా కొనసాగాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందనే విషయంపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా అమీర్‌పేట నుంచి ఎస్సార్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు అమీర్‌పేట- ఎస్సార్‌నగర్ మార్గాన్ని తాత్కాలికంగా నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవల సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

# కేరళను తాకినా నైరుతి రుతుపవనం

(మొదటి పేజీ తరువాయి)

కురుస్తున్నాయి. ఇక అక్కడ ఇనుంచి తమిళనాడు, కర్నాటక,ఆంధ్రాలకు విస్తరిస్తాయి. మరో వారంలోపే ఈ రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు కొంత ఆలస్యంగా వచ్చాయి. వాస్తవానికి మే 26వ తేదీననే నైరుతి రుతపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగా అంచనా వేసింది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందులయ్యాయి. కాగా రుతుపవనాల ప్రభావంతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలప్పుళ, కొట్టాయం, ఎర్నాకుళం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో అటు తమిళనాడులోని 15 జిల్లాల్లోనూ రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిక జారీచేసింది. ఇదిలావుంటే.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్-సెప్టెంబర్) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. దీర్ఘకాల సగటుతో పోలిస్తే 90శాతం వర్షమే ఈ సీజన్‌లో కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్‌నినో పరిస్థితులు ఆవిర్భవిస్తున్నాయని, జూన్‌లో ఇవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో మాత్రం బలంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.

# సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు

(మొదటి పేజీ తరువాయి)

స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించిన వైద్య సిబ్బంది వెంటనే అప్రమత్తయ్యారు. గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి సీసీఎంబీకి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలి

**జగిత్యాల,జూన్ 4 :** రాష్ట్ర ప్రజానికంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేదని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. వానకాలం పంట సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతున్నా గాని ప్రభుత్వానికి ముందస్తు కార్యచరణ ప్రణాళికను ఇంకా తయారు చేసుకోలేదని వెల్లడించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట రుణాలకు సంబంధించి కార్యచరణను ఇంకా రూపొందించ లేదని ఆరోపించారు. కనీసం ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా మూడు సంవత్సరాల కాలంలో ఆరు పంటలు పండాయని, ఇందులో ఎన్ని పంటలకు రైతు భరోసా కల్పించారో ఆయన ఆత్మకే తెలుసని విమర్శించారు. ధాన్యం సేకరణపై కాంగ్రెస్ , బీజేపీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతు గురించి ఆలోచించడం లేదని విమర్శించారు. పప్పు దినుసులు, నూనె గింజలు పండించాలని సలహా ఇస్తున్న ప్రభుత్వం వాటికి ఏ విధమైన ప్రోత్సాహం కల్పిస్తుందో చెప్పడం లేదని పేర్కొన్నారు. కోతుల బెడద నుంచి పంటలను కాపాడేందుకు కోతుల పునరుత్పత్తి నిలుపుదల కేంద్రాన్ని జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలని, తక్షణమే రైతుకు సోలార్ ఫెన్సింగ్ 50 శాతం రాయితీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో యూరియా అందుబాటులో లేదని, యూరియా యాప్‌ను తొలగించి నేరుగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**హైదరాబాద్,జూన్ 4 :** వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ నీటితో పంటల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు స్పష్టం చేశారు. పంట వ్యర్థాలను కాల్చడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు చెప్పారు. రూ. 2,284.32 కోట్లతో కొహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. జూన్ 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇక వ్యవసాయశాఖకు చెందిన ఖాళీ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ ఆస్తుల రక్షణ కోసం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఖాళీ స్థలాల్లో ఎ÷-లాంటేషన్ లేదా లీజు ద్వారా ఆదాయం సమీకరణ చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఫెర్టిలైజర్ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రశంసలు కురిపించిందని చెప్పారు. తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ విధానం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్ అమలుకు తెలంగాణను పైలట్ రాష్ట్రంగా ఎంపిక చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యాప్ సమర్థ అమలుకు రాష్ట్రానికి ప్రోత్సాహకాలు అందిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

- రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి
- ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు
- జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు










**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 04( పీపుల్స్ న్యూస్)**

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని, రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని,ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అన్నారు.99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలను సందర్శించి గ్రామాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని, డీఆర్‌డీఏ, ఎంపీడీవోలు, ఎంపీఓల సమన్వయంతో జిల్లా స్థాయిలో జాబ్ క్యాలెండర్ రూపొందిస్తామని తెలిపారు. తాగునీటి ట్యాంకు నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాల ప్రయోజనాలు సకాలంలో అందాలంటే నమోదు కీలకమని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు వేదికల ద్వారా రైతులకు పూర్తి సహకారం అందుబాటులో ఉంటుందని చెప్పారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజలు అధికంగా పాల్గొనాలని, ఉపాధి పనుల్లో కార్మికుల భాగస్వామ్యం పెరిగితే గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీఓ భవనాలు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత నిధులు లభించే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకయ్య, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు , గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రవాణా అధికారి,





**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 04 ( పీపుల్స్ న్యూస్)**

ముఖ్య ప్రణాళిక అధికారిములుగు జిల్లాలో జిల్లా రవాణా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఠాకూర్ ఈశ్వర్ సింగ్, ములుగు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన బి. సత్యనారాయణ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావును కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ శాఖల పరిధిలో విధులను నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన దమ్మన్నపేట విద్యార్థి కూచన గణేష్.

## - ఓబీసీ విభాగంలో 904 వ ర్యాంకు.




**రేగొండ,జూన్4(పీపుల్స్ న్యూస్):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన కూచన రాజేందర్- స్వప్న దంపతుల కుమారుడు కూచన గణేష్ జేఈఈ అడ్వాన్స్‌డ్-2026లో ప్రతిభ కనబరిచాడు. ఓబీసీ విభాగంలో 904వ ర్యాంకు సాధించి గ్రామానికి, కుటుంబానికి గర్వకారణంగా నిలిచాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. చిన్నప్పటి నుంచే చదువులో మెరుగైన ప్రతిభ కనబరుస్తూ వచ్చిన గణేష్ పదో తరగతిలో 10 జీపీఏ సాధించాడు. అనంతరం ఇంటర్మీడియట్‌లో 980 మార్కులు సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించాడు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదవాలన్న లక్ష్యంతో కృషి చేసిన గణేష్, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకు సాధించడం ద్వారా తన కలను సాకారం చేసుకునే దిశగా ముందడుగు వేశాడు.గణేష్ విజయంపై గ్రామస్థులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియ జేశారు. అతని విజయం గ్రామంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# ప్రజారోగ్యంతో చెలగాటమా?.. ఫతేనగర్ చెత్త సమస్యపై అధికారుల సీరియస్ ఫోకస్

- రాంకీ నిర్లక్ష్యంపై డీసీ సీరియస్.. ఫతేనగర్‌లో చెత్త తొలగింపుకు ప్రత్యేక చర్యలు....
- ఫతేనగర్‌లో చెత్త కుప్పలపై అధికారుల ఆకస్మిక తనిఖీ రాంకీపై చర్యలకు డీసీ హెచ్చరిక
- ప్రజలకు అండగా ఉంటానన్న మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్





**బాలానగర్ జూన్ 04 ( పీపుల్స్ న్యూస్)**

ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న పారిశుద్ధ్య సమస్యలపై అధికారులు కఠిన వైఖరి అవలంబిస్తున్నారు. బోయిన్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్‌లో ఇటీవల చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో పలు ప్రాంతాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఫతేనగర్ ఫ్లైఓవర్ కింద ఉన్న ప్రాంతాలు, ఇందిరా గాంధీపురం, ఎల్‌బీఎస్ నగర్, గౌతమ్ నగర్, పిట్టల బస్తీ, శోభన కాలనీ తదితర ప్రాంతాల్లో చెత్త నిల్వలు అధిక మవడంతో దుర్వాసన, దోమల వ్యాప్తి, అంటువ్యాధుల భయం నెలకొంది. ఈ సమస్యను స్థానిక ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రత్యేకంగా స్పందించి సమస్య తీవ్రతను జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం బోయిన్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్యు నాయక్, మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌లతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. చెత్త సేకరణలో నిర్లక్ష్యం, పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలను ప్రత్యక్షంగా గమనించిన అధికారులు పరిస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాల్లో చెత్త కుప్పలు పేరుకుపోవడం, వాటి తొలగింపులో జాప్యం జరగడం పట్ల స్థానికులు అధికారులకు తమ గోడును వినిపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డీసీ డాక్యు నాయక్, ప్రజల ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. చెత్త నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్న రాంకీ సంస్థ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, సంస్థ నిర్లక్ష్యంపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేరుకు పోయిన చెత్తను యుద్ధప్రాతిపదికన తొలగించి పారిశుద్ధ్య పరిస్థి తులను సాధారణ స్థితికి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపడతామని చెప్పారు. అనంతరం మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గత పదేళ్లుగా ప్రజాసేవలో కొనసాగుతున్న తాను, ఫతేనగర్ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. త్రాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పింఛన్లు, రేషన్ కార్డులు వంటి ప్రజా సమస్యల విషయంలో ఎవరైనా తనను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజల తరఫున ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను త్వరి తగ తిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల విశ్వాసమే తనకు బలమని, ప్రజాసేవనే తన తొలి కర్తవ్యంగా భావిస్తు న్నానని పేర్కొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ సందర్భంగా స్థానిక నాయకులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది, పారిశుద్ధ్య విభాగం అధికా రులు, వార్డు ప్రజలు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృ ష్టికి తీసుకెళ్లారు. అధికారుల జోక్యంతో ఫతేనగర్‌లో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాలుగైదు రోజుల్లో రాష్ట్రానికి నైరుతి - ఈనెల ఆశాజనకంగానే ఉందని అంచనా

నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ కేంద్రం ప్రకటించింది. కేరళతో పాటు తమిళనాడులోకి ప్రవేశించిన రుతుపవనాలు రెండో రోజుల్లో మరికొన్ని ప్రాంతాల్లో విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు తెలిపింది. నైరుతి రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని నాలుగైదు రోజుల్లో తెలంగాణలోకి ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారిణి శ్రావణి తెలిపారు. జూన్ మాసం ఆశాజనకంగా ఉందని సాధారణం కన్నా వర్షాలు ఎక్కువగా కురుస్తాయంటున్న వాతావరణ శాఖ అధికారిణి శ్రావణితో మా ప్రతినిధి జ్యోతికిరణ్ ముఖాముఖి.ప్రశ్న : రుతుపవనాలు సాధారణం కంటే ఆలస్యంగా రావడానికి గల కారణం ఏంటి? జవాబు : ఈ సంవత్సరం ఎల్?నీనో ప్రభావం ఉంది. హిందూమహాసముద్రం డైపోల్? న్యూట్రల్ కండీషన్?లో ఉండటం వల్ల సాధారణంగా జూన్? 1న కేరళ తీరాన్ని తాకాల్సిన రుతుపవనాలు 4 రోజులు ఆలస్యమయ్యాయి. నేడు కేరళ తీరాన్ని తాకాయి. నేటి నుంచి రుతుపవనాల కదలికలు ఆశాజనకంగా ఉన్నాయి. కేరళతో పాటు దక్షిణ కర్ణాటక ప్రాంతాలకు రేపటికి చేరుకునే అవకాశం ఉంది. అలాగే వీటి కదలికలో వేగం పెరిగితే 3 నుంచి 4 రోజుల్లో దక్షిణాంధ్రతో పాటు తెలంగణకు చేరుకునే అవకాశం ఉంది. దాదాపుగా 8, 9 తేదీల్లో రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉంది.ప్రశ్న : నైరుతి ప్రభావంతో రాష్ట్రం వర్షాలు కురుస్తాయా? లేదా ఎల్?నీనో ప్రభావంతో ముఖం చాటేసే అవకాశం ఉందా?జవాబు : జూన్? వరకు చాలా ఆశాజనకంగా కనిపిస్తుంది. మధ్య తెలంగాణ ప్రాంతంలో సాధరణం కంటే వర్షపాతం కాస్త ఎక్కువగానే నమోదు కానుంది. ఎల్?నీనో ప్రస్తుతానికి ఎన్?సోట్రాన్సిటింగ్? ఫేజ్?లో ఉంది. ఇది జూలైలో ఎల్?నీనోగా రూపాంతరం చెందితే తరువాత నెలలో రాష్ట్రంలో పొడి గాలులు వీచే అవకాశం ఉంది.ప్రశ్న : రాష్ట్రంలో ఏమైనా వర్షం కురిసే అవకాశం ఉందంటారా?జవాబు : ప్రస్తుతానికి ఈ ఐదు రోజులు చాలా విస్తారంగా వర్షాలు కురుసే అవకాశం ఉంది. ముఖ్యంగా మధ్య తెలంగాణలో ఉరుములు మెరుపులతో కూడివ వర్షాలు కురవనున్నాయి. దీనితో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచనున్నాయి. ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని ఆదిలాబాద్?, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లోనే ఈదురు గాలుల ప్రభావం ఉండనుంది. ేవర్షాలు కురవనున్నాయి. దీనితో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచనున్నాయి. ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని ఆదిలాబాద్?, ఆసిఫాబాద్, నిర్మల్, ంపు మధ్య తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షం నమోదయ్యే సూచనలున్నాయి. రేపటి నుంచి వచ్చే నాలుగు రోజుల్లో భారీ వర్ష సూచనలు కనిపిస్తున్నాయి.ప్రశ్న : ఈ వర్షాల ప్రభావంపై పెగంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచనున్నాయి. ఉత్తర తెలంగాణ ాచ్చరికలను జారీ చేశారా?జూన్? నెలలో వర్షపాతం ఆశాజనకంగా ఉన్నప్పటికీ తర్వాత దీని ప్రభావం కాద్ది కొద్దిగా తగ్గుతూ వస్తుంది.ప్రశ్న : నైరుతి రుతుపవనాల ఆగమంతో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టనున్నాయా?జవాబు : ప్రస్తుతానికి సాధారణం కంటే 1నుంచి 2 డిగ్రీలు తక్కువగానే వర్షాలు నమోదవుతున్నాయి. రేపటి నుంచి 2 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది.

## కొండాపూర్ కిమ్స్ వైద్యులు ఘనత - అరుదైన లాపరోస్కోపిక్ విప్పుల్ సర్జరీ సక్సెస్



**కొండాపూర్ :** గతంలో పాంక్రియాటిక్ శస్త్రచికిత్స జరిగిన వ్యక్తికే అరుదైన లాపరోస్కోపిక్ విప్పుల్ సర్జరీని కొండాపూర్ కిమ్స్ హాస్పిటల్స్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్జరీకు సంబంధించిన వివరాలను శస్త్రచికిత్స చేసిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా.సీ.హెచ్.నవీన్ కుమార్ తెలిపారు.మరో శస్త్రచికిత్స అవసరమైంది : హైదరాబాద్ నగరానికి చెందిన ఓ 52 ఏళ్ల మహిళ గతంలో క్రానిక్ కాల్సిఫిక్ ప్యాంక్రియాటిటిస్‌కు ఓపెన్ శస్త్రచికిత్స చేయించుకున్నారని నవీన్? కుమార్ పేర్కొన్నారు. అదే రోగికి ఇప్పుడు లాపరోస్కోపిక్ విప్పుల్ సర్జరీ చేసి ప్రాణాలు కాపాడామని ఆయన వెల్లడించారు. రోగి అప్పటికే లేటరల్ ప్యాంక్రియాటికోజేజునోస్టమీ శస్త్రచికిత్స చేయించుకున్నారని చెప్పారు. అయితే ఆమె పచ్చకామెర్లు (జాండిస్), వాంతులతో ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. సమగ్ర వైద్య పరీక్షల అనంతరం, ప్యాంక్రియాస్‌లో మిగిలిన రాళ్లు (రిమ్నెంట్ ప్యాంక్రియాటిక్ స్టోన్స్) డ్యూడెనమ్‌లో అడ్డంకిగా (డ్యూడెనల్ అబ్స్ట్రక్షన్) ఉన్నట్లు వైద్యులు గుర్తించారని అన్నారు. దీనితో మరొక శస్త్రచికిత్స అవసరమైందని వివరించారు.ఆ సమస్యలు ఉండటంతో మరింత క్లిష్టం : గతంలో నిర్వహించిన ఓపెన్ శస్త్రచికిత్స కారణంగా శరీర నిర్మాణంలో మార్పులు రావడం, అంటుకునే కణజాలం (అడ్హీజన్స్) ఏర్పడటం వంటి సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. దీంతో ఈ శస్త్రచికిత్స అత్యంత క్లిష్టంగా మారిందని వెల్లడించారు. అయినప్పటికీ మినిమల్లి ఇన్వేసివ్ విధానాన్ని ఎంచుకున్నామని అన్నారు. లాపరోస్కోపిక్ విప్పుల్ శస్త్రచికిత్స (ప్యాంక్రియాటోడ్యూడెనెక్టమీ)ను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.కొత్త విధానంలో రీకన్స్ట్రక్షన్ : మునుపటి ప్యాంక్రియాటిక్ శస్త్రచికిత్సలు చేసిన రోగుల్లో తిరిగి లాపరోస్కోపిక్ విప్పుల్ శస్త్రచికిత్స చేయడం అత్యంత అరుదైన విషయమని ఆయన అన్నారు. శరీర నిర్మాణంలో మార్పులు, అంటుకునే కణజాలం, శస్త్రచికిత్స మార్గాల మార్పులు వంటి కారణాల వల్ల ఇలాంటి శస్త్రచికిత్సలు చాలా సవాలుగా ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంలో, రోగి శరీర నిర్మాణానికి అనుగుణంగా గ్యాస్ట్రోఇంటెస్టినల్ కంటిన్యూయిటీని కొనసాగించేందుకు వైద్యులు ఒక కొత్త విధానంలో రీకన్స్ట్రక్షన్ చేపట్టారని వివరించారు. ఈ నూతన విధానమే శస్త్రచికిత్స విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు.తిరిగి ఆపరేషన్ చేయడం చాలా అరుదు : గతంలో నిర్వహించిన ఓపెన్ ప్యాంక్రియాటిక్ శస్త్రచికిత్స తరువాత లాపరోస్కోపిక్ విధానంలో తిరిగి ఆపరేషన్ చేయడం చాలా అరుదైనదిగా అభివర్ణించారు. దీనికి ఖచ్చితమైన ప్రణాళిక, ఉన్నత స్థాయి నైపుణ్యం అవసరమని ఆయన అన్నారు. ఆపరేషన్ సమయంలో తక్షణ నిర్ణయాలు అవసరం అని తెలిపారు.ఈ శస్త్రచికిత్స విజయం అత్యంత అరుదు : శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యంగా కోలుకొన్నారని డా.నవీన్ కుమార్ అన్నారు. వారం రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ప్రస్తుతం ఆమె స్థితి స్థిరంగా ఉందని చెప్పారు. ఫాలోఅప్‌లో బాగానే ఉన్నట్లు వెల్లడించారు. మొదటగా శస్త్రచికిత్స చేసిన రోగిలో లాపరోస్కోపిక్ విప్పుల్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించిన ఈ ఘటన చాలా అరుదైనదిగా ఆయన పేర్కొన్నారు. ఇది మినిమల్లి ఇన్వేసివ్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సల్లో సాధించిన పురోగతిని ప్రతిబింబిస్తోందని వెల్లడించారు"మునుపటి ప్యాంక్రియాటిక్ శస్త్రచికిత్సలు చేసిన రోగుల్లో తిరిగి లాపరోస్కోపిక్ విప్పుల్ శస్త్రచికిత్స చేయడం అత్యంత అరుదైన విషయం. శరీర నిర్మాణంలో మార్పులు, అంటుకునే కణజాలం, శస్త్రచికిత్స మార్గాల మార్పులు వంటి కారణాల వల్ల ఇలాంటి శస్త్రచికిత్సలు చాలా సవాలుగా ఉంటాయి. ఈ సందర్భంలో, రోగి శరీర నిర్మాణానికి అనుగుణంగా గ్యాస్ట్రోఇంటెస్టినల్ కంటిన్యూయిటీని కొనసాగించేందుకు వైద్యులు ఒక కొత్త విధానంలో రీకన్స్ట్రక్షన్ చేపట్టారు. ఈ నూతన విధానమే శస్త్రచికిత్స విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించింది"

## 'పోలవరం నిండినప్పుడు వానలు పడితే ఏంటి పరిస్థితి, భద్రాచలం మన్యానికి ముప్పు ఎంత'



**భద్రాచలం :**పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరీ తీర ప్రాంతమైన భద్రాచలం మన్యానికి ముప్పు పొంచి ఉంది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించకున్నా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఫుల్ రిజర్వాయర్ ట్యాంక్ లెవల్ (ఎఫ్ఆర్ఎల్) ఒకవేళ నీటి నిల్వ ద్వారా అవగతమవుతోంది. ప్రస్తుతం ఎఫ్ఆర్ఎల్ 135 అడుగులు (41.15 మీటర్లు) మేర ఉన్న సందర్భంలో వాటిల్లే నష్టాల గురించి సర్వే పనులు కొనసాగుతున్నాయి. ఒకవేళ (45.72 మీటర్లు) అంటే 150 అడుగుల వరకు ఎఫ్ఆర్ ఉంటే సంభవించే నష్టాల గురించి కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే ఈ విషయమై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కూడా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీఈవోకు లేఖ రాశారు.కమిటీ ద్వారా పర్యవేక్షణ : ప్రాజెక్టులో ఎఫ్ఆంఎల్ స్థాయి 150 అడుగులకు చేరిందంటే భద్రాచలం దగ్గర సాధారణ రోజుల్లో కూడా 43 అడుగుల వరకు వరద ప్రవాహం పారుతుంటుంది. అంటే ఈ ఎత్తులో నీరు ప్రవహిస్తున్నప్పుడు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ఇప్పుడు ఇదే సమస్య సర్వత్రా కలవర పరుస్తోంది. దీంతో ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించి పోలవరం వరదను పర్యవేక్షించనున్నారు. ఈ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి, వరద గురించి సర్కారుకు నివేదికలు పంపనుంది.అప్పుడు వానొస్తే పరిస్థితేంటి? : ప్రాజెక్టులో నీటి నిల్వ 150 అడుగుల మేర ఉన్నప్పుడు వానలు కురిస్తే అధిక ప్రాంతాలపై ముంపు ప్రభావం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంలో రామాలయం మెట్ల దాకా నీరు ప్రవహించే ప్రమాదముందని చెబుతున్నారు. రాబోయే ఏడాది వరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసే దిశగా ఆంధ్రప్రదేశ్? సర్కారు ముందుకెళ్తోంది. అయితే, అనంతరం చోటుచేసుకునే పరిణామాలు ఎలా ఉండబోతున్నాయన్నదే అంతుపట్టడం లేదు. భద్రాచలం, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ అధికారులు పర్యటించారు. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నారు.బాధితులకు పరిహారం అందించాలి : ఈ సమస్యను పరిష్కరించాలంటూ బీఆర్?ఎస్? నేత హరీశ్‌రావు ప్రాజెక్ట్ అథారిటీ సీఈవోకు లేఖ రాశారు. పోలవరం పూర్తయితే భద్రాచలం పట్టణానికి నిత్యం జలగండమేనని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆటంకం గ్రామాలకే పరిమితం కాలేదనీ, పరిశ్రమలకూ బ్యాక్‌వాటర్ ముప్పు ఉందన్నారు. ముంపు బాధితులకు పరిహారం అందించి పునరావాసం కల్పించాలన్నారు. భద్రాచలం వద్ద తక్షణమే కరకట్టల నిర్మాణం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భద్రాచలంలోనే పోలవరం అథారిటీ ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు. ప్రస్తుతం భద్రాచలంలో పర్యటిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ బృందం అధికారులకు పినపాక, భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు ఆ లేఖను అందజేశారు.ఓట్లు తొలిగే అవకాశం : 2014లో రాష్ట్రాల విభజన సమయంలో ముంపు పేరిట పూర్తిగా ఐదు మండలాలు పాక్షికంగా రెండు మండలాలను ఏపీలో విలీఈ ప్రాంత స్వరూపం భౌగోళికంగా మారిపోయింది.

# రూ.1.08 లక్షల లెక్క చెప్పరేం.?

- మౌనం వెనుక మతలబు ఎంటి.?
- బిల్లులు బోగస్.. స్పందన జీరో..
- కాలయాపన చేస్తున్నారా.?..సాక్ష్యాలు తారుమారు చేస్తున్నారా.?.

**(గోవిందరావుపేట) ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 04 (పీపుల్స్ న్యూస్)** గోవిందరావుపేట మండలం పసర పంచాయతీలో లక్షా ఎనిమిది వేల రూపాయల నిధుల గోల్‌మాల్ వ్యవహారం వెలుగులోకి వచ్చి రోజులు గడుస్తున్నా పాలకవర్గం, సర్పంచ్, సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై గ్రామంలో తీవ్ర చర్చ జరుగుతోంది. అంతర్యం ఏమిటి? అవినీతిని అంగీకరించడమేనా? నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు వచ్చినప్పుడు వెంటనే వివరణ ఇవ్వాలి. కానీ మౌనం వహించడం 'ఏదో జరిగింది' అనే అనుమానాన్ని బలపరుస్తోందని గ్రామస్తులు అంటున్నారు.

**సాక్ష్యాలు తారుమారు చేసే యత్నమా?**

సమయం గడిచే కొద్దీ రికార్డులు సరిచేయడం, ఎంబీ బుక్‌లో మార్పులు చేయడం, బిల్లులు సృష్టించడం వంటివి చేసేందుకే కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**. పైస్థాయి ఒత్తిడా?**

అసిస్టెంట్ ఇంజనీర్, పాలకవర్గ సభ్యుల హస్తం ఉందనే ప్రచారం ఉండటంతో ఉన్నతాధికారులు సైతం మౌనం వహిస్తున్నారా అనే అనుమానం వ్యక్తమవుతోంది.

**ప్రజల్లో రేకెత్తుతున్న అనుమానాలు:**

'దొంగే దొరికిపోయాక సైలెంట్ అయిపోతాడు. నిజాయితీ ఉంటే వెంటనే లెక్క చెప్పాలి కదా' అని గ్రామ యువకులు ప్రశ్నిస్తున్నారు. హోటల్ యజమాని పేరుతో రూ.1,08,000 చెక్కు డ్రా చేశారని ఆరోపణలు ఉన్నా ఒక్కరూ ఖండించకపోవడం గమనార్హం. గతంలో గ్రామసభ తీర్మానాలను సైతం బుట్టదాఖలు చేశారని, ఇప్పుడు కూడా అదే తంతు నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం దుర్వినియోగంపై పూర్తిస్థాయి విచారణ జరపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే ఉద్యమం తప్పదని తేల్చిచెప్పారు. ప్రతి పైసాకు లెక్క చెప్పాల్సిన పాలకులే దోపిడీకి తెరలేపితే సామాన్యుడి బతుకు ఏంటి?' అని ప్రజలు నిలదీస్తున్నారు. అధికారుల మౌనం అవినీతికి పరోక్ష మద్దతు ఇచ్చినట్టే అవుతుందని స్థానికులు మండిపడుతున్నారు.

### లక్షా ఎనిమిది వేలు ఏమయ్యాయి..?

పసర పంచాయతీలో నిధులు మాయం..?
హోటల్ బిల్లుల చాటున అభివృద్ధి పనులా..?
ఏఈ, సర్పంచ్‌పై అనుమానపు వేలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గ్రామ అభివృద్ధి పేరుతో వచ్చిన లక్షా ఎనిమిది వేల రూపాయల ప్రజాధనం గల్లంతయ్యింది. పసర గ్రామపంచాయతీలో నిధుల గోల్‌మాల్ బట్టబయలైంది.గ్రామంలో నల్లాల పైపులైన్ పనులు చేశామని, ఇతర అభివృద్ధి పనులు నడిపించామని కాగితాలపై లెక్క చూపి, అసలు మాత్రం ఒక హోటల్ యజమాని పేరుతో రూ.1,08,000 చెక్కు రాయించి డ్రా చేసిన వైనం ఇప్పుడు గ్రామంలో కలకలం రేపుతోంది.

**ఎంబీ బుక్‌లో మాయాజాలం**

అభివృద్ధి పనులు జరగకుండానే జరిగినట్లు మెజర్మెంట్ బుక్‌లో నమోదు చేసి, దొంగ బిల్లులు సృష్టించారన్నది గ్రామస్థుల ప్రధాన ఆరోపణ. ప్రజాధనాన్ని ఇష్టారాజ్యంగా పంచుకుని, రికార్డుల్లో మాత్రం పనులు చూపించడం పరిపాటిగా మారిందని మండిపడుతున్నారు.

**ఏఈ, సర్పంచ్ పాత్రపై నీలినీడలు..?** ఈ మొత్తం వ్యవహారంలో అసిస్టెంట్ ఇంజనీర్, సర్పంచ్, పాలకవర్గ సభ్యుల హస్తం ఉందనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో గ్రామసభలో చేసిన తీర్మానాలను సైతం బుట్టదాఖలు చేసిన పాలకవర్గంపై అధికారుల ఉదాసీనత గ్రామస్థుల ఆగ్రహానికి కారణమవుతోంది.

**విచారణ జరపండి.. లేదంటే రోడ్డెక్కుతాం** నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే, పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

**ప్రజాధనం పారదర్శకత శూన్యం** ఎన్నికలప్పుడు అభివృద్ధి అంటూ ఊదరగొట్టే నేతలు, గద్దెనెక్కాక ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పైసాకు లెక్క చెప్పాల్సిన పాలకులే దోపిడీకి తెరలేపితే ఇక సామాన్యుడి బతుకు ఎటు..? అని ప్రశ్నిస్తున్నారు.

# రామప్ప దేవాలయం ను సందర్శించిన చేవెళ్ళ ఎంపీ కోండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్







**రామప్ప ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 04 (పీపుల్స్ న్యూస్)** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని చేవెళ్ళ ఎంపీ కోండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్ సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయమండపంలో ఈవో ఇమ్మడి భాస్కర్ శాలువాలతో సన్మానించారు. ఆలయ చరిత్ర శిల్పకళా ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సంధర్శించారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు శ్రీకాంత్, దశరథ్, దేవాదాయ టూరిజం పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

# గ్రామసభల్లోని అభివృద్ధి ప్రణాళికతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా..

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.









**రేగొండ, ప్రతి నిధి జూన్ 04 (పీపుల్స్ న్యూస్)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభల్లో గ్రామ అభివృద్ధి చేపట్టే అభివృద్ధి పనులకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.రేగొండ మండల కేంద్రంలో గురువారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు స్థానిక సర్పంచ్ వారణాసి మౌనిక-అంజి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్రతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యం గ్రామాల సమస్యలను గుర్తించి, మౌలిక సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను సంబంధిత అధికారులు సేకరించాలని ఎమ్మెల్యే గండ్ర సూచించారు. అలాగే పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతు సంక్షేమ పథకాలు సహా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయో లేదో గ్రామస్థులు పరిశీలించాలని సూచించారు.గ్రామ స్థాయి నుంచే సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గండ్ర పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ఇలాంటి సభలకు కొందరు అధికారులు హాజరు కాకపోవడం ఎమ్మెల్యే గండ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గ్రామాల్లో ఉపాధి హామీ పనిలో సంఖ్య పెంచాలని, సకాలంలో వారికి డబ్బులు పడేలా అధికారులు చూడాలని ఎమ్మెల్యే గండ్ర సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ సభలో సంబంధిత అధికారులు భూభారతి, సాదా బైనామా, విద్యుత్తు, రైతు సమస్యలు పంటల వివరాలను అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, స్థానిక తాసిల్దార్ కే శ్వేత, ఎంపీడీవో యం వెంకటేశ్వర్ రావు,ఏవో వాసుదేవ రెడ్డి, ట్రాన్స్కో ఏఈ వంగ రాజు, సిఐ కరుణాకర్, ఎస్సై సుధాకర్, హౌసింగ్ ఏఈ హేమలత, ఇరిగేషన్ ఏఈ, స్థానిక సర్పంచి మౌనిక, కార్యదర్శి దండె రాజ్ కుమార్, ఉప సర్పంచ్ ఎల్దొండి నరేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్నం రవి,టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి,ఎడ్ల మల్లారెడ్డి, సర్పంచులు గడ్డే రఘు, నడిపెల్లి వెంకట్రావు, రోంటాల సదయ్య, కోలపాక ప్రసంగి, సామల సురేందర్,పున్నం భాస్కర్, అంగన్వాడీ టీచర్లు, మహిళా గ్రూప్ సభ్యులు, ఆశా వర్కర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుకు ఘన జన్మదిన వేడుకలు

**- శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్ జూన్ 05 ( పీపుల్స్ న్యూస్)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని రాజకీయ, సామాజిక వర్గాల్లో విశిష్ట గుర్తింపు పొందిన వివేకానందనగర్ కాలనీ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై మాధవరం రంగారావుని శాలువాతో ఘనంగా సత్కరించి, పూల బుకే అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవలో విశేష అనుభవం కలిగిన మాధవరం రంగారావు ప్రజల మన్ననలు పొందిన నాయకుడని కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శ ప్రాయ మని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విజయాలతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కూకట్‌పల్లి మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు పాల్గొని మాధవరం రంగారావుకి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. పూలమాలలు, బుకేలు అందజేస్తూ నాయకులు, కార్యకర్తలు మాధవరం రంగారావుపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజా సేవలో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుక కూకట్‌పల్లి ప్రాంత రాజకీయ వర్గాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో జరిగిన ఈ జన్మదిన కార్యక్రమం ఆత్మీయత, అభిమానానికి ప్రతీకగా నిలిచింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని రాజకీయ, సామాజిక వర్గాల్లో విశిష్ట గుర్తింపు పొందిన వివేకానందనగర్ కాలనీ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై మాధవరం రంగారావుని శాలువాతో ఘనంగా సత్కరించి, పూల బుకే అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవలో విశేష అనుభవం కలిగిన మాధవరం రంగారావు ప్రజల మన్ననలు పొందిన నాయకుడని కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శ ప్రాయ మని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విజయాలతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కూకట్‌పల్లి మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు పాల్గొని మాధవరం రంగారావుకి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. పూలమాలలు, బుకేలు అందజేస్తూ నాయకులు, కార్యకర్తలు మాధవరం రంగారావుపై తమ అభిమానాన్ని చాటు కున్నారు. ఆయన ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజా సేవలో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుక కూకట్‌పల్లి ప్రాంత రాజకీయ వర్గాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో జరిగిన ఈ జన్మదిన కార్యక్రమం ఆత్మీయత, అభిమానానికి ప్రతీకగా నిలిచింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని రాజకీయ, సామాజిక వర్గాల్లో విశిష్ట గుర్తింపు పొందిన వివేకానందనగర్ కాలనీ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై మాధవరం రంగారావుని శాలువాతో ఘనంగా సత్కరించి, పూల బుకే అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవలో విశేష అనుభవం కలిగిన మాధవరం రంగారావు ప్రజల మన్ననలు పొందిన నాయకుడని కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శ ప్రాయ మని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విజయాలతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కూకట్‌పల్లి మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు పాల్గొని మాధవరం రంగారావుకి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. పూలమాలలు, బుకేలు అందజేస్తూ నాయకులు, కార్యకర్తలు మాధవరం రంగారావుపై తమ అభిమానాన్ని చాటు కున్నారు. ఆయన ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజా సేవలో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుక కూకట్‌పల్లి ప్రాంత రాజకీయ వర్గాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో జరిగిన ఈ జన్మదిన కార్యక్రమం ఆత్మీయత, అభిమానానికి ప్రతీకగా నిలిచింది.

## నకిలీ, గడువు ముగిసిన చాక్లెట్ల తయారీ కేంద్రంపై హెచ్-ఫాస్ట్ , ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడి

**- ఒకరి అరెస్ట్, భారీగా నిల్వలు స్వాధీనం**







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 4 (పీపుల్స్ న్యూస్):.**

హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ, ఆహార భద్రతా ప్రమాణాలను ఉల్లంఘించి నకిలీ , గడువు ముగిసిన రసాయనాలతో చాక్లెట్లను తయారు చేస్తున్న ఒక ముఠా గుట్టును హైదరాబాద్ సిటీ పోలీస్ ప్రత్యేక విభాగం 'హెచ్-ఫాస్ట్' బృందం రట్టు చేసింది. హబీబ్‌నగర్ లోకల్ పోలీస్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారితో కలిసి జరిపిన ఈ సంయుక్త దాడిలో ఒక నిందితుడిని అరెస్ట్ చేసి, భారీ మొత్తంలో నిషేధిత, గడువు ముగిసిన చాక్లెట్ ఉత్పత్తులను, యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. సీతారాంబాగ్, ఓల్డ్ మల్లేపల్లి, హైదరాబాద్ కు చెందిన కొండ కార్తీక్,: నమ్మకమైన సమాచారం మేరకు, హెచ్-ఫాస్ట్ బృందం సబ్-ఇన్స్పెక్టర్లు (రా×) శ్రీ పి. కృష్ణయ్య, శ్రీ అభిలాష్, శ్రీ వి. శంకర్ మరియు సిబ్బంది, హైదరాబాద్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ (ఖైరా) సమీనా బేగం మరియు హబీబ్‌నగర్ పోలీసులతో కలిసి ఓల్డ్ మల్లేపల్లిలోని సీతారాంబాగ్‌లో గల "విగ్నేట్ ఫుడ్ స్పెషాలిటీస్ ప్రైవేట్ లిమిటెడ్" (ఇంటి నెంబర్ 11-1-940/1/2) పై మెరుపు దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిందితుడు కొండ కార్తీక్ లాభార్జనకమే ధ్యేయంగా, నిబంధనలకు విరుద్ధంగా చాక్లెట్లను తయారు చేస్తూ, ప్యాకింగ్ , విక్రయాలు జరుపుతున్నట్లు కనుగొన్నారు. సదరు కేంద్రంలో లభించిన అనేక చాక్లెట్ ప్యాకెట్ల లేబుళ్లపై తయారీ తేదీ బ్యాచ్ నంబర్, గడువు ముగింపు తేదీ , 'బెస్ట్ బిఫోర్' వివరాలు ఏవీ లేకపోవడాన్ని అధికారులు గమనించారు. మరింత లోతుగా పరిశీలించగా, చాక్లెట్ల తయారీలో గడువు ముగిసిపోయిన ఫ్లేవర్లు, ఎస్సెన్స్‌లు , వివిధ రకాల రంగు పొడులను నిల్వ ఉంచి వాడుతున్నట్లు గుర్తించారు. అలాగే సదరు సంస్థకు కొత్త ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ నంబర్ 13622011001557 ఉన్నప్పటికీ, పాత లైసెన్స్ నంబర్ 2011403300519 వివరాలతో ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేస్తున్నట్లు తేలింది. వీటితో పాటు, అక్కడ పనిచేసే సిబ్బందికి ఎలాంటి వైద్య ధృవీకరణ పత్రాలు లేకపోవడం, పెస్ట్ కంట్రోల్ రికార్డులను నిర్వహించకపోవడం వంటి అనేక ఉల్లంఘనలు బయటపడ్డాయి. ఈ కేసుల్లో క్యారమెల్ చాక్లెట్: 20 బాక్సులు (ఒక్కో బాక్స్ 10 కిలోలు) -- మొత్తం 200 కిలోలు, చోకో బాల్స్: 02 కార్టన్లు -- మొత్తం 20 కిలోలు, చాక్లెట్ స్టిక్స్: 03 కార్టన్లు, మార్ష్‌మెల్లో జుజుబి: 40 బాక్సులు, క్రాన్‌బెర్రీ చాక్లెట్లు: 32 పీసులు, పాన్ చాక్లెట్లు: 22 పీసులు, జీడిపప్పు చాక్లెట్లు: 18 పీసులు, యంత్రాలు: ప్యానింగ్ మెషీన్లు (04), చాక్లెట్ మెల్టింగ్ మెషీన్లు (02) స్వాధీనం చేసుకున్నారు. గడువు ముగిసిన ఫ్లేవర్లు , ఎస్సెన్స్ వివరాలు:బబుల్ గమ్, కార్న్ సిరప్, చాక్లెట్ మరియు క్రీమ్ సోలబుల్ కలర్, రోజ్ వైట్, మీఠా పాన్ కలర్, పెప్పర్‌మింట్ బూస్టర్, ఆరెంజ్ ఆయిల్ స్వీట్, స్ట్రాబెర్రీ, పెప్పర్‌మింట్, ఆరెంజ్, మ్యాంగో, వెనిలా, లిచీ, చిల్లీ, వైలెట్, పింక్, రెడ్, పైనాపిల్, ఎల్లో గ్రే, గ్రీన్, బ్లూ, ఫ్రెంచ్ బిస్కెట్స్, మిక్స్, పాన్‌కేక్ సిరప్ మొదలైన రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. హెచ్-ఫాస్ట్ బృందం ఈ గడువు ముగిసిన ఫ్లేవర్లను, నిరూపితం కాని రంగులను మరియు చాక్లెట్ నిల్వలను పూర్తిగా జప్తు చేసింది. నిందితుడిని మరియు స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు అప్పగించారు. ఈ మేరకు హబీబ్‌నగర్ పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీ దేశంలోని అత్యుత్తమ పోలీసు శిక్షణా సంస్థలలో ఒకటి

**- తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్.**











**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూన్ 4 (పీపుల్స్ న్యూస్) :**

తెలంగాణ పోలీస్ అకాడమీ దేశంలోని అత్యుత్తమ పోలీసు శిక్షణా సంస్థలలో ఒకటిగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్ అన్నారు. హైదరాబాద్‌లోని రాజా బహదూర్ వెంకటరామరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్ట్ డీజీపీ కి స్వాగతం పలికారు. గౌరవ వందనం తర్వాత డీజీపీ అకాడమీలోని యూనిట్ ఆసుపత్రి, పరిపాలనా విభాగం, ఆడిటోరియం, తరగతి గదులు, మెస్‌లు, క్రీడా భవన్, ఫైరింగ్ రేంజ్, పరేడ్ గ్రౌండ్ తదితర ముఖ్య భవనాలు శిక్షణా సదుపాయాలను పరిశీలించారు. అనంతరం సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అకాడమీలో నిర్వహిస్తున్న ఇండక్షన్ మరియు ఇన్ సర్వీస్ శిక్షణా కార్యక్రమాలు, సిలబస్, సంస్థాగత బాధ్యతలు, మౌలిక వసతులు, భవన సదుపాయాలు, నిర్వహించిన వర్క్‌షాప్‌లు మరియు సెమినార్‌లు, సంక్షేమ కార్యక్రమాలు, అలాగే అకాడమీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పై సమగ్ర వివరాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అధికారులు , సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించిన సి.వి. ఆనంద్, అకాడమీలో శిక్షణ అందిస్తున్న అధికారులను అభినందించారు. పోలీసు శిక్షణలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలంటే అధికారులు, సిబ్బంది మధ్య టీమ్ వర్క్ , సమన్వయం , సంస్థాగత స్ఫూర్తి ఎంతో అవసరమని ఆయన చెప్పారు. దేశంలోని ప్రముఖ శిక్షణా సంస్థలలో ఒకటైన నిసా లో తన సేవల్ని గుర్తుచేసుకుంటూ, ప్రొఫెషనల్ పోలీసింగ్‌లో శిక్షణ యొక్క కీలక ప్రాధాన్యాన్ని డీజీపీ వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ ట్రైనింగ్ సెంటర్లు , జిల్లా శిక్షణా కేంద్రాలు ,. ఇతర శిక్షణా సంస్థలను మౌలిక వసతులు మెరుగు పరచడం ద్వారా మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. శిక్షణా కార్యక్రమాల సమర్థవంతమైన నిర్వహణకు అవసరమైన అనుమతులు, ఇతర సంస్థాగత అవసరాల విషయంలో చీఫ్ ఆఫీస్ నుంచి పూర్తి సహకారం అందిస్తామని డీజీపీ హామీ ఇచ్చారు. అన్ని ర్యాంక్స్ కు చెందిన పోలీసు సిబ్బందికి తప్పనిసరి శిక్షణా కోర్సులను క్రమబద్ధంగా నిర్వహించి, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా నొక్కి చెబుతూ, ఇందుకు చీఫ్ ఆఫీస్ నుంచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందజేయబడతాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ అమలు, సైబర్ నేరాల దర్యాప్తు, మోటారు వాహనాల చట్టం అమలు, రోడ్డు భద్రత మరియు ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి వాటి పై ప్రత్యేక దృష్టి సారించాలని అకాడమీ అధికారులకు డీజీపీ సూచించారు. తద్వారా కార్యాచరణ పరమైన పోలీసింగ్ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. తెలంగాణ పోలీస్ అధికారుల రిట్రీట్ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ మొదటి వారంలో నిర్వహిస్తామని డీజీపీ ప్రకటించారు. అలాగే, మహిళా సిబ్బందికి సంబంధించి సంస్కరణలు, సమగ్ర భాగస్వామ్యం సంస్థాగత మద్దతు వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి "తెలంగాణ కాన్ఫరెన్స్ ఫర్ ఉమెన్ ఇన్ పోలీస్" కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమీకి చెందిన సీనియర్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగను పట్టుకున్న మార్కెట్ పోలీసులు

**- దొంగిలించిన బంగారు , వెండి అభరణాలు స్వాధీనం.**



**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 4 (పీపుల్స్ న్యూస్) :**

ఒక ఇంటి దొంగతనం కేసును విజయవంతంగా ఛేదించి, గోవాకు చెందిన ఒక అంతర్రాష్ట్ర నేరస్థుడిని మార్కెట్ పోలీసులు పట్టుకున్నారు దొంగిలించబడిన బంగారం, వెండి ఆభరణాలతో కూడిన మొత్తం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...... ఢిల్లీ , ఉత్తర ఢిల్లీ జిల్లా, బురారి, భగత్ కాలనీ, బుధ్ బజార్ రోడ్ కు చెందిన మనోజ్ సింగ్ (28), తరచూ అంతర్రాష్ట్ర దొంగతనాలు చేసేవాడు. ఢిల్లీలో బంగారం, వెండి ఆభరణాలు దొంగిలించిన 19 దొంగతనాల కేసులలో ఇతనికి ప్రమేయం ఉంది. ఇతను పలు కేసులలో పరారీలో ఉన్నాడు మరియు ఇతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. గతంలో ఏడు క్రిమినల్ కేసులకు సంబంధించి ఇతను తీహార్ జైలులో ఉన్నాడు. తదుపరి అవసరమైన చర్యల కోసం ఢిల్లీ పోలీసులకు సమాచారం అందిస్తున్నారు.

# బీఫ్ వండి బంగాల్ సీఎంను భోజనానికి ఆహ్వానించిన మహిళ ఆ తర్వాత ఏమైందంటే



**బంగాల్:** హరియాణాలోని గురుగ్రామ్?కు చెందిన ఓ మహిళ బీఫ్ గురించి మాట్లాడుతూ చేసిన వీడియో వివాదానికి దారితీసింది. అందులో తాను బీఫ్ వండుతున్నానని, బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి తినడానికి ఆహ్వానిస్తున్నట్లుగా పేర్కొంది. ఆ వీడియో కాస్త వైరల్ కావడంతో పలువురు ఫిర్యాదులు చేశారు. దీంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపరచగా, జ్యుడీషియల్ కస్టడీ విధించారు.వీడియోలో ఏముందసోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చిన వీడియోలో మహిళ వంటగదిలో వంట చేస్తూ బంగాలీ భాషలో మాట్లాడుతున్నట్లు కనిపించింది. ఈ సందర్భంగా ఆమె బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి పేరును ప్రస్తావిస్తూ మాట్లాడింది. వీడియోలో తాను బీఫ్ వండానని, దానితో పాటు రొట్టెలు కూడా సిద్ధం చేశానని, అవసరమైతే అన్నం కూడా వండగలనని చెప్పింది. అంతేకాకుండా ఈద్? రోజు విధించిన ఆంక్షలు గురించి ప్రస్తావించింది. సోషల్ మీడియాలో ఈ వీడియో వేగంగా వైరల్ కావడంతో నెటిజన్ల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది. మహిళ వ్యాఖ్యలపై ఫిర్యాదువీడియోపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదులు చేశారు. మతపరమైన భావోద్వేగాలను దెబ్బతీసేలా వీడి యోలో వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. దీంతో గురుగ్రామ్ పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదుల ఆధారంగా వీడియోను పరిశీలించిన అనంతరం మహిళపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.మహిళ అరెస్టిర్యాదులు అందిన తర్వాత అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లు ఏసీపీ (క్రైమ్) నవీన్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా మే 30న మహిళను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం జూన్ 8వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. వైరల్ వీడియో అసలు ఉద్దేశం ఏమిటి, అందులో చేసిన వ్యాఖ్యల ప్రభావం ఏమిటి అనే విషయాలపై మరింత దర్యాప్తు జరుగుతోందని వెల్లడించారు.దర్యాప్తు నివేదిక ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. అయితే మంగళవారం (జూన్? 2న) ఆ మహిళ తన న్యాయవాది ద్వారా బెయిల్? పటిషన్?ను దాఖలు చేసింది. ఆ పిటిషన్?ను కోర్టు నిరాకరించింది. అయితే ఆమె వేరే రాష్ట్రానికి చెందినది, విడుదల చేస్తే నగరం విడిచి వెళ్లి సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పోలీసులు వాదించారు.బంగాల్?లో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సువేందు అధికారి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగా బీఫ్ అమ్మకాలను నిషేధించింది. జంతు వధకు సంబంధించి మార్గదర్శకాలను కూడా సవరించారు. అలాగే బక్రీద్? రోజున జంతువులను వధించకూడదని ఆదేశించారు. ఇక సువేంద్ సర్కార్ బహిరంగ ప్రదేశాల్లో జంతు వధపై పూర్తి స్థాయి నిషేధం విధించింది. ఈ నిబంధనలు సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా అనేది తనిఖీలు చేసే అధికారులను ఎవరూ అడ్డుకోరాదని, ఇందుకు సహకరించాలని ఉత్తర్వుల్లో తెలిపింది. ఆవులు, ఎద్దులు, గేదెలు, దూడలను వధించాలంటే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలని పేర్కొంది. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ. 1,000 జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఒక ప్రత్యేక నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో కొందరు పిటిషన్ వేశారు. ఈ ఉత్తర్వును 1950 నాటి చట్టానికి, దాని ప్రకారం రూపొందించిన నిబంధనలకు విరుద్ధంగా ఉందని పిటిషన్?లో పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను హైకోర్టు సమర్థించింది.

# టీఎంసీకి మరో షాక్.. మేయర్ పదవికి దీదీ సన్నిహితురాలు గుడ్‌బై



**పశ్చిమ బెంగాల్::** అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. బిధాన్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కృష్ణా చక్రవర్తి.. గురువారం తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా అనంతరం ఆమె మాట్లాడుతూ.. 'ఇది పూర్తిగా నా వ్యక్తిగత నిర్ణయం. 16 ఏళ్లుగా నేనీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. ఎవరి పటఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారామెన్లా నాకే అసంతృప్తి లేదు. నిబంధనల ప్రకారమే రాజీ నామా చేశా. నాకు నేను కొంత సమయం కేటాయించాలి అనుకుంటున్నాను. కౌన్సిలర్‌గా కొనసాగుతూ ప్రజలకు సేవ చేయదలచుకున్నాను' అని చెప్పారు.టీఎంసీ అధినేత్రి, మాజీ సీఎం మమతా బెనర్జీకి సన్నిహి తురాలిగా ఉన్న కృష్ణా చక్రవర్తి తన రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. స్థానిక కార్పొరేషన్ అధికారులూ ఆమె రాజీనామా లేఖ అందిన విషయాన్ని ధ్రువీకరించారు. అలాగే రాష్ట్ర పురపాలక వ్యవహారాల శాఖ మంత్రి, అదనపు ప్రధాన కార్యదర్శికి కూడా లేఖ ప్రతులను పంపినట్లు అధి కారులు తెలిపాంఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారామెు. ఆమె రాజీ నామా ఆమోద ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుందని స్పష్టం చేశారు.కాగా.. తృణమూల్ కాంగ్రెస్‌లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో కృష్ణా చక్రవర్తి నిర్ణయం బెంగాల్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. టీఎంసీకి సుదీర్ఘకాలంగా సేవలందించిన నేతగా, మమతకు అత్యంత సన్నిహితురాలిగా కృష్ణా చక్రవర్తికి పేరుండటంతో ఈ రాజీనామాకు ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఇజ్రాయెల్--లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం



**ఇజ్రాయెల్:** పశ్చిమాసియా శాంతి స్థాపనలో భాగంగా కీలక అడుగు పడింది. వరుసగా దాడులు చేసుకుంటున్న ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలనా విభాగం వెల్లడించింది. ఈ పరిణామం ఇరాన్‌తో, అమెరికా, ఇజ్రాయెల్ కలిసి చేస్తున్న యుద్ధం ముగింపునకు కూడా ఉపయోగపడుతుందని అమెరికా అభిప్రాయపడింది. అయితే, కాల్పుల విరమణ వెనుక ఇరాన్ ఉన్నట్లు తెలుస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ వరుసగా దాడులు చేస్తూనే ఉంది.దీంతో లెబనాన్‌పై దాడులు ఆపకపోతే అమెరికాతో శాంతి చర్చలు కొనసాగించలేమని ఇరాన్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ జోక్యం చేసుకుని ఇజ్రాయెల్--లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేలా చేసినట్లు సమాచారం. ఇరు దేశాల ప్రతినిధులు కాల్పుల విరమణకు అంగీకరించారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తుండగా, అమెరికా కూడా ఇరాన్‌లోని దీవులపై దాడులకు తెగబడింది. బదులుగా ఇరాన్ కూడా యూఏఈ, కువైట్‌పై దాడులు చేస్తోంది. మరోవైపు హార్ముజ్ జలసంధి వద్ద ఇరాన్, అమెరికా దళాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా లెబనాన్--ఇజ్రాయెల్ మధ్య తాజా ఒప్పందం వల్ల సరిహద్దులో శాంతి భద్రతలు నెలకొంటాయి. అలాగే, ఇరాన్ మద్దతు ఇస్తున్న హెజ్బొల్లా తీవ్రవాదులు కూడా ఇజ్రాయెల్‌పై దాడులు ఆపాలి.రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు లేవు కాబట్టి.. సరిహద్దులో పైలట్ జోన్లు ఏర్పాటు చేసి, పరిస్థితిని సమీక్షిస్తుంటారు. సరిహద్దులో లెబనీస్ ఆర్మీ మాత్రమే పని చేస్తుంది. దీనివల్ల అక్కడ ఉగ్రకార్యకలాపాల్ని తగ్గిస్తారు. రెండు దేశాల మధ్య మరోసారి జూన్ 22న చర్చలు జరుగుతాయి. భవిష్యత్‌లో ఇరు దేశాల మధ్య సంబంధాల్ని ఆయా దేశాలు మాత్రమే నిర్ణయించుకుంటాయని ఒప్పందంలో నిర్ణయించారు.

# దిల్లీలో హోటల్ అగ్నిప్రమాదం- యజమానిపై హత్య కేసు- మేనేజర్ కోసం గాలింపు



**దిల్లీ:** దిల్లీలోని మాలవీయ నగర్ ప్రాంతంలో జరిగిన ఘోర అగ్నిప్రమాద ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో హోటల్ యజమాని లవ్‌కేశ్ బజాజ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, ప్రస్తుతం పరారీలో ఉన్న హోటల్ మేనేజర్ కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు.ఘటనపై మాలవీయ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు, హోటల్ యజమాని లవ్‌కేశ్ బజాజ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్)లోని సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. నేరపూరిత హత్యకు సమానమైన చర్యలు, అగ్నిప్రమాదం ద్వారా ఆస్తి నష్టం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించడం వంటి ఆరోపణలను చేర్చారు. ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యంపై ప్రత్యేకంగా దర్యాప్తు కొనసాగుతోంది.'నిర్వహణ బాధ్యతలు వేరొకరికి అప్పగించానుఅరెస్టు అనంతరం జరిగిన విచారణలో లవ్‌కేశ్ బజాజ్ పలు కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. హోటల్ నిర్వహణను స్వయంగా పర్యవేక్షించే సమయం తనకు లేదని, రోజువారీ కార్యకలాపాలన్నీ మరో వ్యక్తికి అప్పగించినట్లు పోలీసులకు తెలిపినట్లు తెలుస్తోంది. బిల్లింగ్, ఖాతాలు, నిర్వహణ వ్యవహారాలు అన్నీ అదే వ్యక్తి చూసుకునేవాడని విచారణలో పేర్కొన్నట్లు సమాచారం. హోటల్‌లో గదుల పరిమాణం పెంచడం, ఇతర నిర్మాణ మార్పులు చేయాలని కొందరు సూచించారని, అలాంటి మార్పులు సాధారణమేనని తనకు చెప్పినట్లు బజాజ్ విచారణలో వెల్లడించినట్లు వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా, హోటల్‌కు తప్పనిసరిగా ఉండాల్సిన ఫైర్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ) లేకపోయిన విషయాన్ని కూడా అంగీకరించినట్లు సమాచారం.భద్రతా నిబంధనల ఉల్లంఘనపై అనుమానాలు ప్రాథమి క విచారణలో భవనంలో తీవ్రమైన భద్రతా లోపాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అతిథులు బయటకు వెళ్లేందుకు ఒకే ప్రవేశ, నిష్క్రమణ మార్గం మాత్రమే ఉండటం, కిటికీలు మూసివే యబడటం, ప్రధాన ద్వారం సెన్సార్ ఆధారంగా పనిచేయడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో ఇవే ప్రాణనష్టాన్ని మరింత పెంచినట్లు అధికారులు భావిస్తున్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించారా లేదా అన్న అంశంపై దర్యాప్తు కొనసాగు తోంది.రికార్డుల పరిశీ లనలో పోలీసులుప్రస్తుతం హోట ల్‌కు సంబంధించిన విద్యుత్ శాఖ, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ విభాగాల అనుమతులను పోలీసులు పరిశీలిస్తున్నారు. నిర్మాణ మార్పులకు అధికారిక అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై కూడా విచారణ జరుగుతోంది. అదనంగా, నిందితుడికి సంబంధించిన ఇతర ఆస్తుల వివరాలను కూడా సేకరిస్తున్నారు. హోటల్ యాజమాన్యం, నిర్వహణ బాధ్యతలు ఎవరి వద్ద ఉన్నాయనే అంశాన్ని లోతుగా పరిశీలిస్తున్నారు.దర్యాప్తులో భాగంగా, కేంద్ర ప్రభుత్వ బీఎన్‌బీ పథకం కింద ఈ భవనానికి కేవలం ఆరు డబుల్ బెడ్ రూమ్స్? నిర్వహణకు మాత్రమే అనుమతి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే హోటల్‌లో బేస్‌మెంట్‌తో కలిపి మొత్తం 25 గదులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ భవనాన్ని బజాజ్ 2022లో కొనుగోలు చేసినట్లు సమాచారం. అంతకుముందు అక్కడ ఖాదీ దుకాణం ఉండేదని విచారణలో వెల్లడించినట్లు తెలుస్తోంది.బుధవారం జరిగిన ఈ అగ్నిప్రమాదంలో మొత్తం 21 మంది మరణించారు. వారిలో 12 మంది విదేశీ పౌరులు, 9 మంది భారతీయులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దాదాపు 58 మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చి సమీప ఆస్పత్రులకు తరలించారు. మంటలు వేగంగా వ్యాపించడంతో పలువురు అతిథులు బయటకు రాలేకపోయినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. సహాయక చర్యలు చేపట్టినప్పటికీ భారీ ప్రాణనష్టం సంభవించింది.

# కాంగ్రెస్ చరిత్రను మనస్థత్వాన్ని ప్రతిబింబించేలా రాహుల్ వ్యాఖ్యలు




ప్రధాని మోదీ సారథ్యంలోని ఎన్‌డీఏ సర్కార్ ఏడాదిలోపు కూలిపోతుందంటూ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తిప్పికొట్టింది. అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడింది. ఏడాదిలోపు మోదీ ప్రధానిగా ఉండరని, ఆయన నియంత్రణలో ఉన్న వ్యవస్థ ఇప్పుడు కుదుపులకు గురై అంతర్గతంగా కుప్పకూలిపోతోందని రాహుల్ వ్యాఖ్యానించారు. ప్రజా వ్యతిరేకతను అణిచివేసేందుకు దేశంలో అత్యవసర పరిస్థితి విధించే ప్రమాదం కూడా ఉందన్నారు.'కాంగ్రెస్ పార్టీలోనే అసలైన అత్యవసర పరిస్థితి ఉంది'అయితే ఈ వ్యాఖ్యలను బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా గట్టి బదులిచ్చారు. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్ చరిత్రను, మనస్థత్వాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలోనే అసలైన అత్యవసర పరిస్థితి ఉందని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీలోనే సంస్థాగత పతనం, తిరుగుబాటు ఉందని, ఆ పార్టీ నేతలే ఒకరి తర్వాత ఒకరు పార్టీని వీడుతున్నారని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌లోనే తిరుగుబాటు ఎదుర్కొంటోందన్నారు."రాహుల్ గాంధీ ఎమర్జెన్సీ చరిత్ర ఉన్న కుటుంబం నుంచి వచ్చా రు. అందుకే ప్రతి ఒక్కరూ ఎమర్జెన్సీ విధిం చడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన నమ్ము తున్నారు. భారతదేశంలో రాజ్యాంగాన్ని ఒక్క సారి మాత్రమే ఉల్లంఘించారు, అది కూడా ఇందిరా గాంధీ చేశారు. ఆమె రాజ్యాంగ సంస్థ లను ఎలా బలహీనపరిచి, వాటి పనిలో జోక్యం చేసుకున్నారో అందరికీ తెలిసిందే. ప్రజాస్వామ్యం కంటే వంశపారంపర్య పాలనకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే రాహుల్ గాంధీ, ఈనాటికీ ప్రతిచోటా ఎమర్జెన్సీనే చూస్తున్నారు. వంశపారంపర్య రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీ తిరుగుబాటును ఎదుర్కొంటోంది" అని పూనా వాలా ఒక వీడియో ప్రకటనలో అన్నారు. 'పదే పదే ఆరోపణలతో దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు'ఇక, భారత సంస్థలపై రాహుల్ పదేపదే ఆరోపణలు చేస్తూ, విదేశాల్లో దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని షెహజాద్? పూనావాలా ఆరోపించారు. "మీరు ప్రతిపక్ష నాయకుడు. అబద్ధాలు ప్రచారం చేయడం, భయాందోళనలు సృష్టించడం, లాభార్జన చేయడం, ఇదే మీ పద్ధతి. మీరు విదేశాల్లో భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు వ్యతిరేకంగా మాట్లాడతారు. అంతర్జాతీయంగా భారతదేశాన్ని అప్రతిష్టపాలు చేసే ఎజెండాను ఎవరైనా చేపట్టారంటే అది మీరే" అని వ్యాఖ్యానించారు.అలాగే, ఆర్థిక వ్యవస్థ, కోవిడ్ వ్యాక్సిన్ నుంచి జాతీయ భద్రత వంటి విషయాల వరకు పలు అంశాలపై రాహుల్ గతంలో అసత్య ప్రకటనలు చేశారని షెహజాద్? పూనావాలా ఆరోపించారు. "భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని రాహుల్ పదేపదే చెప్పారు. అంతేకాదు, భారత వ్యాక్సిన్‌లకు వ్యతిరేకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్‌కు, గాల్వాన్‌లో భారత్? తీసుకున్న చర్యలకు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా మీరు భారత సాయుధ దళాల మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా గతంలో మిమ్మల్ని మందలించింది. ఇప్పటికైనా ప్రజల్లో భయాందోళన కలిగించే రాజకీయాలను ఆపండి" అని విమర్శించారు.అసలేం జరిగింది?బుధవారం ఇందిరా భవన్?లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న రోజుల్లో దేశంలో ఆర్థిక సునామీ రాబోతోందని హెచ్చరించారు. దేశంలో ప్రస్తుతం పెరుగుతున్న ధరలు ఆరంభం మాత్రమేనని, మునుపెన్నడూ లేని విధంగా ఆర్థిక సంక్షోభం రాబోతోందని, దాన్ని ఎవ్వరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. అయితే, అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాల ప్రభావం నుంచి దేశాన్ని రక్షించే వ్యవస్థలను అధికార బీజేపీ బలహీనపరిచిందని తెలిపారు. అంతేకాదు, ఎన్నికల సంఘం సహా పలు వ్యవస్థల్లో తిరుగుబాటు వచ్చే పరిస్థితి ఉన్నట్లు తనకు సమాచారం అందుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేకతను అణచివేయటానికి ఎమర్జెన్సీని విధించినా విధించొచ్చునని అన్నారు.

# తమిళనాడులో ఫుడ్ పాయిజన్ కలకలం.. 100 మందికిపైగా అస్వస్థత




**పశ్చిమ బెంగాల్:**అసెంబ్లీలో ఇటీవల కనిపించిన దృశ్యాలు పార్లమెంటులో కూడా పునరావృతం కానున్నాయా? టీఎంసీ ఎంపీలు కూడా తిరుగుబాటు బావుటా ఎగరవేయనున్నారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. టీఎంసీకి చెందిన సుమారు 20 మంది ఎంపీలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇప్పటికే ఈ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై ఉన్నతస్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తృణమూ ల్‌కు లోక్‌సభలో 28 మంది ఎంపీలు, రాజ్యసభలో 13 మంది ఎంపీలు ఉన్నారు. పార్లమెంటులో ఎంపీల సంఖ్యాపరంగా టీఎంసీ రెండో అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉంది. ఈ నేపథ్యంలో పార్లమెంటులో ప్రతిపక్షం ప్రభావం గణీయంగా తగ్గుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో కనిపించిన సీన్ రాబోయే కొన్ని రోజుల్లో పార్లమెంటులో కూడా కనిపిస్తుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. టీఎంసీ రెబల్ వర్గం బలం మరింత పెరుగుతుందని అంటున్నారు. ప్రస్తుతం తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ తమ పార్టీ ఎన్నికల గుర్తు, పార్టీ పేరును కాపాడుకునే పనిలో నిమగ్నమైనట్టు మీడియాలో వార్తలు వెలువడ్డాయి.టీఎంసీకి రాష్ట్రంలో 80 ఎమ్మెల్యేలు ఉండగా రుతువ్రత బెనర్జీ నేతృత్వంలో 58 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు బావుటా ఎగరేసిన విషయం తెలిసిందే. అసెంబ్లీలో తామే అసలైన టీఎంసీ అని రుతువ్రత స్పష్టం చేయడంతో ఆయనకు ప్రతిపక్ష నేత హోదా దక్కింది. పశ్చిమబెంగాల్‌లో ఓటమి తరువాత టీఎంసీలో విభేదాలు పెరిగాయి. రాష్ట్రంలో అవినీతి, ఆర్‌జీ కార్ హత్యాచారం కేసులో ప్రభుత్వ తీరును సొంత పార్టీ నేతలే విమర్శించారని సమాచారం.

# కువైట్ ఎయిర్‌పోర్టుపై ఇరాన్ డ్రోన్ దాడి




**కువైట్ :** కువైట్ ఎయిర్‌పోర్టుపై ఇరాన్ బుధవారం డ్రోన్ దాడిచేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 67 మంది గాయ పడగా, ఒక భారతీయుడు మరణించాడు. కువైట్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 1పై ఇరాన్ డ్రోన్‌తో దాడి చేసింది. ఈ ఘటనతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.మరోవైపు ఎయిర్‌పోర్టుకు కూడా భారీ నష్టం సంభవించింది. రూఫ్‌టాప్ కూలిపోయింది. గాయపడిన వారిలో విమాన ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఎయిర్‌పోర్టుపై దాడి జరగడంతో విమాన సర్వీసుల్ని నిలిపివేస్తూ ఎయిర్‌పోర్ట్ అథారిటీ నిర్ణయం తీసుకుంది. పలు అంతర్జాతీయ విమానాల్ని ఇతర విమానాశ్రయాలకు ళ్లించారు. ఇరాన్ డ్రోన్ దాడి ఘటనతో భారీ పేలుడు సంభవించింది. మంటలు భారీగా ఎగసిపడ్డాయి. పొగ చాలా దూరం వరకు అల్లుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను కువైట్ జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తన ఎక్స్ ఖాతాలో విడుదల చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది.

# దిల్లీ అగ్నిప్రమాద భవనంలో అనేక లోపాలు



**దిల్లీ:** మాలవీయ నగర్‌లో జరిగిన అగ్ని ప్రమాదం దర్యా ప్తులో పలు కీలక విషయాలు వెలుగుచూశాయి. మంటలు చెలరేగినప్పుడు భవనం పైకప్పు మార్గం మూసి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కారణంగానే లోపల ఉన్నవారు ప్రాణాలతో తప్పించుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఇంకా అనేక లోపాలను కూడా అధికారులు గుర్తించారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఘటన జరిగిన తర్వాత పోలీసులు గెస్ట్ హౌస్‌లోని గదుల్లో సోదాలు నిర్వహించి దాదాపు 50 నుంచి 60 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో సుమారు 30 పాస్‌పోర్ట్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు. దట్టమైన పొగ, ఊపిరాడకపోవడం వల్లే అత్యధిక మరణాలుఇదిలా ఉండగా, దర్యాప్తు సమ యంలో భవనం భద్రతా, మౌలిక సదుపా యాల్లో అనేక తీవ్రమైన లోపాలను కూడా అధికారులు గుర్తించారు. భవనం కిటికీలు, గ్లాసులు పూర్తిగా మూసివేసి ఉన్నాయని, ఫలితంగా పొగ బయటకు వెళ్లేందుకు ఎలాంటి మార్గం లేకుండా పోయిందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ అగ్నిప్రమాదంలో భవనంలోని మూడో అంతస్తు, బేస్‌మెంట్‌లో ఉన్నవారు ఎక్కువగా ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. దట్టమైన పొగ వల్ల ఊపిరి ఆడకనే అత్యధిక మరణాలు సంభవించినట్లు పేర్కొన్నారు. ఆ భవనంలో సరైన వెంటిలేషన్ ఏర్పాట్లు లేవని, ఎమర్జెన్సీ ఎగ్జిట్? గేటు కూడా లేదని దర్యాప్తులో వెల్లడైంది. ఈ లోపాల కారణంగా పొగ భవనం అంతటా వేగంగా వ్యాపించిందని, తరలింపు ప్రయత్నాలకు తీవ్ర ఆటంకం కలిగించిందని పేర్కొంది. మంటలను అదుపులోకి తెచ్చిన తర్వాత కూడా గెస్ట్ హౌస్‌లోని గదులు అత్యంత వేడిగా ఉన్నాయని, ఇది మంటల తీవ్రతను సూచిస్తోందని తెలిపాయి. ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షిగా భావిస్తున్న కేసర్ సింగ్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

# తెలంగాణలో సెంటిమెంట్ రాజకీయం !

తెలంగాణను ముంచిన వారంతా ఇప్పుడు వీరతాళ్లు వేసుకుని..నా తెలంగాణ అంటూ ఊరేగుతున్నారు. విగ్రహాల పేరుతో కొందరు నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నారు. తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడ్డదని వాపోతున్నారు. ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్ కోసం మళ్లీ రాజకీయ రగడ మొదలయ్యింది. ఎవరికి వారు తామే తెలంగాణ భావి విధాతలమని మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్‌ను బూచిగా చూపి ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతున్నారు. నిజానికి తెలంగాణ ఏర్పడ్డ తరవాత జరిగిన ద్రోహం, అంతకుముందు ఎప్పుడూ జరగలేదు. ఉమ్మడి ఎపిలో జరగనంత దోపిడీ గత 12 ఏళ్లుగా సాగుతోంది. ఎక్కడికక్కడ భూములు దోచుకున్నారు. అప్పుల చేసి దోచుకున్నారు. తెలంగాణను అప్పసుల కుప్పచేసి అనుభవిస్తున్నారు. ఎవరికి వారు తామే తెలంగాణను ఉద్ధరించామని చెప్పుకుంటున్నారు. నిరుద్యోగ సమస్య తీరలేదు. నీటి సమస్యలు తీరలేదు. నిధులు పారించలేదు. అంతెందుకు రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరలకు కొని సేకరణ సక్రమంగా చేయడంలో కూడా విఫలం అయ్యారు. మక్క, జొన్న, మిర్చి, పత్తి రైతులు ఏటా పడుతున్న కష్టాలను పట్టించుకోని అసమర్థులుగా మిగిలి పోయారు. ఇకపోతే తెలంగాణలో కొత్తగా ఆస్తులు సృష్టించలేదు. అయినా పాలకులుగా పనిచేసిన వారు తామే తెలంగాణను ఉద్ధరించామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ప్రజలకు పెన్షన్లు, ఇళ్లు, ఆరోగ్యశ్రీలు ఎరగా వేసి దర్జాగా దోచేస్తున్నారు. నిజానికి ఉమ్మడి ఎపి నుంచి తెలంగాణ విడివడ్డాక తెలంగాణ అభివృద్ధి చెందిందా..లేక అప్పుల పాలయ్యిందా అంటే..అప్పుల పాలయ్యిందని లెక్కలు చెబుతున్నాయి. సమయానికి జీతాలు ఇవ్వలేని వారు పాలకులు అయ్యారు. హైదరాబాద్ మీ అయ్య జాగీరా అని జనసేనాని పవన్ కళ్యాణ్ అనగానే కొందరు ఒంటి కాలిపై లేచి..అవును మా అయ్య జాగీరే అంటున్నారు. ఎందుకంటే మూడో వ్యక్తి వస్తే..దోచుకోవడానికి అవకాశం ఉండదు కనుక...ఎగిరెగిరి పడుతున్నారు. తెలంగాణ సమాజాన్ని బెదిరిస్తున్నావంటూ పవన్‌ను చీల్చి చెండాడేంత పని చేశారు. పవన్ మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు నిజంగానే తెలంగాణలోని కొందరికి బాధ కలిగించాయి. అందులో అనుమానం లేదు. రాజకీయంగా తెలంగాణలో ఉన్న కొందరు జనసేనలోనూ ఉన్నారు. వారికి పదవులు రావాలంటే జనసేన పక్షాన పోటీ చేయాల్సిందే. రాజకీయ పార్టీ అన్న తరవాత పోటీకి సై అంటుంది. జనసేన కూడా అదే చేసింది. అయితే మిగతా ప్రాంతాలకు, తెలంగాణకు ఓ రేఖ అడ్డంగా ఉంది. అదే సెంటిమెంట్. తెలంగాణ ప్రజలను ముంచిందే సెంటిమెంట్. ఆ సెంటిమెంట్‌తోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డది. అది అడ్డం పెట్టుకునే కెసిఆర్ కుటుంబం పదేళ్ల దర్జాగా తెలంగాణలో పాగా వేసి, ఇష్టారాజ్యంగా దోచుకున్నది. పదవులు, డబ్బులు, భూములు దోచేసారు. లక్షల కోట్లు తెలంగాణ నెత్తిన అప్పులు పెట్టారు. తరవాత గత రెండేళ్లుగా కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. అభివృద్ధి పేరిట ఊదరగొట్టిన కాంగ్రెస్ నేతలు పప్పు బెల్లాల్లా తెలంగాణను పంచుకుంటున్నారు. భూములు యధేచ్ఛగా అమ్మేస్తున్నారు. ఈ క్రమంలో పవన్ రాకతో మరోమారు సెటిమెంట్ రగిల్చి బాగుపడాలన్న ధోరణిలో పొన్నం ప్రభాకర్, కెటిఆర్, కవితలు తామే అసలుసిసలు తెలంగాణ వారుసులమని చెప్పుకునే ప్రయత్నంలో పడ్డారు. తెలంగాణ సమాజం అస్తిత్వ సంక్షోభంల పడుతున్నదనీ గొంతు చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఆంధ్రా ఆధిపత్యం కిందకు వెళుతోందని ప్రకటించుకున్నారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీ వెనక బిజెపి, మోడీ ఉన్నారని ఆరోపిస్తున్నారు. తెలంగాణ కూడా భారతదేశంలోనే ఉందని, అందుకు బిజెపి ఎక్కడైనా పావులు కదుపుతుందని తెలుసుకోవాలి. బిజెపికి తెలంగాణ కూడా ఒక రాష్ట్రమని తెలుసు. ఇక్కడ పాగా వేయాలని ఎప్పటనుంచో కలలు కంటోంది. కనుక దాని ప్రయత్నాల్లో అది ఉంది. ఇది రాజకీయం. కెసిఆర్ కూడా భారత రాష్ట్ర సమితి అంటూ దేశాన్ని ఏలుతానని అన్ని రాష్ట్రాలు తిరిగారు. దానిని ఎవరైనా తప్పుపట్టారా అన్నది కెటిఆర్ చెప్పాలి.



రాజకీయ పార్టీ పెట్టి ఇక్కడ వైఎస్ షర్మిల కూడా పాదయాత్ర చేశారు. తాను తెలంగాణ బిడ్డనని ప్రకటించుకున్నారు. అప్పుడు లేని రోషం ఇప్పుడే ఎందుకు వచ్చిందన్నది ప్రశ్న. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం స్వరాష్ట్రంలో ఆంధ్రా వలసవాదం పెరిగింది. దానికి కెసిఆర్ ఆద్యులు. ఆయనే మాకు ఆంధ్రాతో పేచీ లేదంటూ..జగన్‌ను పిలిచి భోజనం పెట్టి అలయ్ భలయ్ చేసుకున్నారు. కృష్ణా నీటిని ఎపికి దోచి పెట్టారని వస్తున్న ఆరోపణలకు కెసిఆర్ బృందం నుంచి సమాధానం లేదు. తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకుని, హైదరాబాద్ సంపదను కొల్లగొట్టడానికి వస్తున్నారని జనసేనాని పవన్ కళ్యాణ్‌ను విమర్శించే ముందు..ఇక్కడ ఎంత కొల్లగొట్టారో చెప్పాలి. ధరణి పేరుతో మోసాలు. కాళేశ్వరం పేరుతో దగా. టెలిఫోన్ ట్యాపింగ్. అస్మదీయులకు రాజ్యసభ పదవులు.. ఇలా చెప్పుకుంటూ పోతే కథలు కోకొల్లలు. ఇప్పుడు రెండేళ్ల పాలనలో మంత్రులందరిపైనా అవినీతి గుప్పు మంటోంది. అయినా ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. తెలంగాణ మేధావులు నోరు మెదపడం లేదు. కాంగ్రెస్ వచ్చాకనే స్వేచ్ఛ వచ్చిందని కోదండరామ్ సార్ అంటున్నారు. అంటే కెసిఆర్ ఉన్నంతకాలం నిరంకుశ పాలనలో మగ్గామనే అర్థం కదా. తెలంగాణ అస్తిత్వం మీద దాడిలో, మోదీ, చంద్రబాబుల ఉమ్మడి ప్రణాళిక దాగి ఉందని ఘోషిస్తున్న వారు, ఏ రకమైన దాడి జరిగిందో చెప్పాలి. ఈ గడ్డపై నివస్తిస్తూ ఇక్కడే మమేకమైన వారంతా తెలంగాణ బిడ్డలే. వాళ్ల పిల్లల భవిష్యత్తు, వారి ఉద్యోగాలు, వ్యాపారాలు అన్నీ ఈ తెలంగాణ రాష్ట్రంతోనే ముడిపడి ఉన్నాయి. రాజకీయ పార్టీలు అన్ని చోట్లా తమ అస్తిత్వం కోసం ప్రయత్నం చేస్తుంటాయి. కెసిఆర్ కుటుంబానికి చెందిన పార్టీలే తెలంగాణకు ప్రతినిధులు కాదు. తెలంగాణ కోసం కష్టపడే వారు ఎవరైనా రాజకీయలు చేసుకునే హక్కు ఉంటుంది. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పోటీ చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనిని తప్పుపట్టడానికి లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చలాయించిన సమైక్య పాలకులు, తెలంగాణ ఏర్పాటుతో అధికారం చేపట్టిన వారు కూడా తెలంగాణను నిలువునా దోచుకున్నారు. కాబట్టి ఎవ్వరు కూడా తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడలేదు. తమ స్వార్థ రాజకీయం కోసమే పోరాడారు. ఇంకా పోరాడుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా ఇదే సెంటిమెంటుతో తమ ఉనికి కోసం కొందరు ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారని గుర్తిస్తే మంచిది.

# పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా

**మీటింగ్‌కు అనుమతి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి**

**ఇంకా సెంటిమెంట్ రాజకీయాలతో మోసం చేస్తే ఊరుకోరు**

**బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు**



**హైదరాబాద్,జూన్4:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఆయన మీటింగ్‌కి అనుమతి ఇస్తే ఏమవుతుందని రాంచందర్ రావు ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌ని మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మళ్లీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాంచందర్ రావు ఆగ్రహించారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో.. బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార రాజకీయాలు చేసింది ఎవరు.. అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు.. అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీ గతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్.. జనసేన సభ కోసం అనుమతి అడిగారని... ఇచ్చి ఉంటే కథ అక్కడే ముగిసేదని.. సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో కాంగ్రెస్ సర్కార్ చెప్పాలని రాంచందర్ రావు ప్రశ్నించారు. ఈ సమావేశం పెట్టుకోవడం ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని చెప్పారు. దాన్ని అడ్డుకోవడమే ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. పవన్ కళ్యాణ్ అంశాన్ని బీజేపీ మీద రుద్దే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిస్తేనే కొందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారికి కేసీఆర్ హయాంలో మంత్రి పదవులు ఇచ్చారని రాంచందర్ రావు ఆగ్రహించారు. ఏపీలో బీఆర్ఎస్ ఆఫీస్ పెట్టలేదా.. అని ప్రశ్నించారు. తెలంగాణ నిధులను పంజాబ్‌లో కేసీఆర్ పంచలేదా.. అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బీజేపీ సపోర్ట్ చేయడంతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఆనాడు పార్లమెంటులో తమ పార్టీ మద్దతు ప్రకటించిందని అన్నారు. సుష్మా స్వరాజ్ బేషరతుగా మద్దతు ఇస్తేనే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇస్తానని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది.. అని రాంచందర్ రావు ప్రశ్నించారు. 12 ఏళ్ల నుంచి నీళ్ల మీద ఒక పాలసీ కూడా ఎందుకు తేలేదని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా కంటే తక్కువ వాటాను కేసీఆర్ ఒప్పుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను డీకే శివకుమార్‌కి.. రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ సూపర్ హీరో అని రాంచందర్ రావు అభివర్ణించారు. మున్ముందు బిజెపి తెలంగాణలో కీలకంగా మారుతుందన్నారు.

# రెండోరోజూ అమరావతిలో నారాయణ పర్యటన

**వాగుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**వర్షాకాలం నీటి జాగ్రత్తలపై మంత్రి సూచనలు**



**అమరావతి,జూన్4:** వర్షాకాలం దృష్ట్యా రాజధాని అమరావతిలో వాగుల అభివృద్ధి పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. వాగుల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. పురపాలక శాఖ మంత్రి పి నారాయణ రెండోరోజు గురువారం రాజధాని అమరావతిలో పర్యటించారు. కొండవీటి వాగు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎన్-9,8,7రోడ్లలో కొండవీటి వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జిల పనుల పురోగతిపై ఆరా తీశారు. బ్రిడ్జిల కింద కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం లేకుండా మట్టి తొలగించాలని అధికారులను ఆదేశించారు. కొండవీటి వాగు వెడల్పు తక్కువగా ఉన్నచోట మరింత వెడల్పు చేయాలని సూచించారు. నీరుకొండలో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను కూడా మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధానిలో ట్రంక్ రోడ్లు, బ్రిడ్జిలు, వాగుల అభివృద్ధి పనులు వేగంగా జరుగు తున్నాయని మంత్రి చెప్పారు. ట్రంక్ రోడ్లపై 43,ఎల్ పి ఎస్ (ల్యాండ్ పూలింగ్)జోన్లలో 32 బ్రిడ్జిలను నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు. వర్షాకాలంలో కొండవీటివాగు ప్రవాహానికి ఇబ్బంది లేకుండా మట్టి తొలగింపు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. శాఖమూరు, పెనుమాక, నీరుకొండ రిజర్వాయర్లలో సగం పని పూర్తయిందని చెప్పారు. కొండవీటివాగు 23.7 కిలోమీటర్లు, పాలవాగు 16.7 కిలోమీటర్లు, గ్రేవిటీ కాలువ 7.84 కిలోమీటర్లు అభివృద్ధి చేస్తున్నామని మంత్రి చెప్పారు. నీరుకొండ రిజర్వాయర్ 440 ఎకరాలలో నిర్మాణం జరుగుతోందని అన్నారు. వైసిపి నాయకులు రైతుల ను రెచ్చగొడుతున్నారని, విభేదాలు సృష్టించి రాజధానిని విధ్వంసం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. అమరావతిపై వైసిపి కమిటీలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతుల భూములను వెనక్కి ఇచ్చేస్తామని వైసిపి నాయకులు చెబుతున్నారని, భవనాలు, రోడ్లు, పైపు లైన్లు ల నిర్మాణం పూర్తయ్యాక సిఎంగా పనిచేసిన వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి అన్నారు. రాజధాని పర్యటనలో మంత్రి వెంట అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) ఛైర్ పర్సన్ డి లక్ష్మీ పార్థసారధి, సి ఆర్ డి ఎ,ఎడిసి చీఫ్ ఇంజినీర్లు ఇతర అధికారులు ఉన్నారు.

# విశాఖ వేదికగా జూలైలో ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు

**పోస్టర్ ఆవిష్కరించిన విద్యార్థి నాయకులు**




**విశాఖపట్టణం,జూన్4:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జాతీయ సమావేశాలు జూలై 13,14,15 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, అధ్యక్షులు రామ్మోహన్ తెలిపారు. గురువారం జగదాంబ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ సమావేశాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఎ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్ష నిర్వహణలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో, పరీక్షను రద్దు చేశారని, దీంతో ఈ పరీక్షకు హాజరైన 23 లక్షల మంది అభ్యర్థులు తీవ్రమైన ఆత్మ క్షోభకు గురయ్యారని చెప్పారు. అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. కేవలం నీట్ పరీక్షలు మాత్రమే కాకుండా యుజిసి పరీక్షలు, ఆఖరికి సిబిఎస్ఎస్సి పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి ఉందన్నారు. సిబిఎస్సి పరీక్ష నిర్వహణలో విఫలం చెందిన సి బి ఎస్ సి కార్యదర్శిని తొలగించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని ఎస్ఎఫ్ఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు అవసరమైన పాఠ్య పుస్తకాలను కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం రూపొందించి పంపిస్తుందని చెప్పారు. వాటి పుస్తకాలలో మతాన్ని బోధించే విధంగా వీటి రూపకల్పన ఉందన్నారు. విద్యను కేంద్రీకరించడం సరికాదన్నారు. విద్య వికేంద్రీకరణ జరగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వేసవి రోజులలో కూడా రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాలలను నిర్వహించాయని, వాటిపై ఎటువంటి చర్య లేదన్నారు. ఎస్ ఎస్ సి లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నతంగా రాణించారని గొప్పలు చెప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అడ్డగోలుగా ప్రైవేట్ విద్యా సంస్థలను ప్రోత్సహించడంతో, ఈ ఏడాది లక్ష మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు దూరమైనట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలలో అధ్యాపకుల పోస్టులు 5 వేలు ఖాళీలు ఉన్నాయన్నారు. గీతం వంటి ప్రైవేటు విద్యాసంస్థను అధికార పార్టీ వారే నడుపుతూ, ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావాలని కోరుతూ, విద్యను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. ఇందుకోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.సాయి తేజ, ప్రధాన కార్యదర్శి జి. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయుని తొలి అవతారం- పిఠాపురంలోని శ్రీపాద శ్రీవల్లభ దత్త క్షేత్ర విశేషాలివే!



ఆంధ్రప్రదేశ్?లోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పిఠాపురం గ్రామం ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందింది. ఇటు పాదగయగా, అటు పురుహూతికా అమ్మవారి శక్తిపీఠంగా విరాజిల్లుతున్న ఈ పవిత్ర క్షేత్రం దత్త క్షేత్రంగా కూడా విరాజిల్లుతోంది. త్రిమూర్తుల స్వరూపమైన దత్తాత్రేయ స్వామి అవతారమైన శ్రీపాద శ్రీవల్లభులు జన్మించిన పుణ్యస్థలం పిఠాపురం. ఈ కథనంలో దత్తాత్రేయ స్వామి అవతార పరంపరలో శ్రీపాద వల్లభస్వామి వెలసిన శ్రీపాద వల్లభ అనఘా దత్త క్షేత్రం గురించిన విశేషాలు తెలుసుకుందాం.

**దత్తాత్రేయుని అవతార విశేషం**

లోకకల్యాణార్థమై భగవంతుని అతీంద్రియ దివ్యశక్తి దుష్టశిక్షణకు, శిష్ట రక్షణకు అవతారాలు స్వీకరిస్తుంది. అలాంటి అవతారాలు ముఖ్యంగా మూడు రకాలని చెప్పవచ్చు. అవి, అంశావతారాలు, పూర్ణావతారాలు, జ్ఞానావతారాలు. ఇందులో అనేవారు జ్ఞానావతారలని శాస్త్రాలు చెబుతున్నాయి.

**దయాస్వరూపుడు దత్తుడు**

దత్తాత్రేయుడు గురు స్వరూపం. మానవునిలో అంతర్లీనంగా ఉన్న అజ్ఞానాన్ని పోగొట్టడమే దత్తాత్రేయుని లక్ష్యం. అజ్ఞానం తొలగిపోతే జ్ఞానాభివృద్ధికి కావలసిన సాధనా మార్గాన్ని సాధకుడు అనుసరించి ముక్తి సోపానాన్ని అధిరోహిస్తాడు. దత్తాత్రేయుడు స్మర్తృగామి! అంటే సాధకుడు మనస్సులో తలచిన వెంటనే వచ్చి ఆదుకుని, ఆపదలను పోగొట్టి సుఖశాంతులను ప్రసాదించే దయాస్వరూపుడు.

**దత్తాత్రేయుని అవతార స్వీకారం**

కలియుగంలో ప్రజలు ధర్మాన్ని విడిచి, ఆచారహీనులై, వ్యసనాలకు బానిసలై ప్రాపంచిక సుఖాలే పరమార్థంగా భావిస్తూ పతనమై పోతున్న దశలో భగీరథుడు పితృరుణం విమోచనం కోసం ఆకాశగంగను భూమి మీదకు తెచ్చినట్లుగా దత్తాత్రేయుడు శ్రీపాద వల్లభుల అవతార రూపంలో మానవాళిని ఉద్ధరించడానికి ఈ భూమి మీద అవతరించారు. శ్రీపాద వల్లభులు వెలసిన పుణ్య ప్రదేశం శ్రీపాద వల్లభ అనఘా దత్తక్షేత్రంగా భాసిల్లుతోంది

**శ్రీపాద వల్లభ అనఘా దత్త క్షేత్రం**

ఆంధ్రదేశంలో గోదావరి జిల్లా పీఠికాపురంలో 1320 -- 1350 మధ్య కాలంలో శ్రీపాద వల్లభులు జన్మించినట్లుగా ఆధారాలున్నాయి. కాలక్రమంలో పీఠికాపురమే పిఠాపురంగా మారింది. పిఠాపురం దత్త క్షేత్రాల్లో ప్రముఖ క్షేత్రం. శ్రీ గురు దత్తాత్రేయుని ప్రథమ అవతారం అయిన "శ్రీ పాద శ్రీ వల్లభ" స్వామి ఈ క్షేత్రంలో జన్మించారని చారిత్రక ఆధారాలున్నాయి. ఈనాటికి ఆయన జన్మించిన గృహం అక్కడ దర్శించుకోవచ్చు. ఆ మహానుభావుడు నివసించిన ఆ పవిత్ర గృహం ప్రస్తుతం "శ్రీ పాద శ్రీ వల్లభ మహా సంస్థానం"గా ఏర్పాటు అయ్యింది. శ్రీ కుక్కుటేశ్వర దేవాలయంలో శ్రీ దత్తాత్రేయుల వారు స్వయంభూ విగ్రహరూపంలో దర్శనం ఇస్తారు.

**సాకార రూపంలో దర్శనమిచ్చే దత్తాత్రేయుని అవతారం**

భారతదేశంలో దత్తాత్రేయుని స్వయంభూ విగ్రహం కేవలం పిఠాపురంలో మాత్రమే కనిపిస్తుంది. మిగతా దత్త క్షేత్రములలో స్వామి వారి పాదుకలు మాత్రమే దర్శనమిస్తాయి. ఈ సందర్భంగా శ్రీపాద వల్లభుల అవతార విశేషం గురించిన చరిత్ర క్లుప్తంగా తెలుసుకుందాం.

**దత్తునిపై బ్రాహ్మణ దంపతుల భక్తిప్రపత్తులు**

పిఠాపురంలో రాజశర్మ, సుమతి అనే బ్రాహ్మణ దంపతులు ఉండేవారు. రాజశర్మ అతిథి అభ్యాగతులకు సేవచేసే స్వభావం కలవాడు. ఆయన ధర్మపత్ని సుమతి కూడా అన్నివిధాల అనుకూలవతి. ఇరువురూ దత్తాత్రేయుని భక్తులే కావడం విశేషం.

**దత్తాత్రేయుని అనుగ్రహం**

ఈ పుణ్యదంపతుల భక్తి ప్రపత్తులకు ప్రసన్నుడైన దత్తాత్రేయుడు ఒక అమావాస్య రోజున అనగా రాజశర్మ పితృకర్మ చేయవలసి వచ్చిన రోజున అవధూత వేషంలో వచ్చి భిక్షను అడిగాడు. బ్రాహ్మణ భోజనం పూర్తి కాకుండా ం భిక్షపెట్టే ఆచారం లేకపోయినా సుమతి ఆ అవధూతకు భిక్షను ఇచ్చుటచే, సంతోషించిన దత్తాత్రేయుడు తన నిజరూపాన్ని ధరించి సుమతిని ఏదైనా వరం కోరుకోమని ఆదేశించాడు.

**పుత్ర భిక్ష కోరిన సుమతి**

దత్తాత్రేయ దర్శనంతో ఆనంద సాగరంలో మునిగిన ఆమె దత్తుని అనేక విధాలుగా స్తోత్రం చేసింది. గతంలో తనకు చాలామంది పుత్రులు కలిగి చనిపోయారని, మిగిలిన ఇద్దరు పుత్రుల్లో ఒకరు గుడ్డివాడు, మరొకరు కుంటివాడని, అందువల్ల తనకు యోగ్యుడైన దత్తుని వంటి కుమారుని అనుగ్రహించమని ప్రార్థించింది. ఆమె ప్రార్థనకు దత్తాత్రేయుడు ప్రసన్నుడై 'తథాస్తు' అని అనుగ్రహించాడు. తదనంతర కాలంలో ఆ దంపతులకు సకల శుభ లక్షణాలతో ఒక కుమారుడు జన్మించగా, ఆ బాలునికి శ్రీపాదుడు అని నామకరణం చేసి అల్లారుముద్దుగా పెంచసాగారు.

**శ్రీపాదుల సన్యాసదీక్ష**

శ్రీపాదునికి 16 సంవత్సరాల వయస్సు వచ్చింది. తల్లిదండ్రులు వివాహం చేయాలని సంకల్పించారు. తన తల్లిదండ్రుల అభిప్రాయాన్ని గ్రహించిన శ్రీపాదుడు తనకు సంసారంపై ఆసక్తి లేదని సన్యాసం స్వీకరించడానికి తల్లి అనుమతి కోరాడు. అందుకు దుఃఖిస్తున్న తల్లిందండ్రులను శ్రీపాదుడు ఓదార్చి, తన అమృతమైన చూపులతో తన సోదరులకు గల గుడ్డితనాన్ని, కుంటితనాన్ని పోగొట్టి వారిని సంతోషపెట్టాడు. వారిరువురు కృతజ్ఞతతో శ్రీపాదుని పాదములు తాకగా. ఆశ్చర్యకరంగా వారు సకల వేదశాస్త్రాల్లో పండితులైనారు.

**దేశసంచారం**

శ్రీపాద వల్లభుడు తన తల్లిదండ్రుల అనుమతితో పిఠాపురం నుంచి ఉత్తర ముఖంగా బయలుదేరి కాశీ క్షేత్రాన్ని సందర్శించి, అక్కడ నుంచి బదరికాశ్రమం చేరి నరనారాయణ దర్శనం చేసుకుని భక్తులకు దత్తదీక్షను అనుగ్రహించారు. నెమ్మదిగా పశ్చిమ సముద్ర తీరాన ఉన్న గోకర్ణ క్షేత్రాన్ని సందర్శించి అక్కడ నుంచి కర్ణాటకలోని కురుపురంలో కొంతకాలం భక్తులను అనుగ్రహించారు. తదనంతర కాలంలో శ్రీపాద వల్లభులు తన భక్తురాలికి ఇచ్చిన వరం ప్రకారం మహారాష్ట్రలోని కరంజియా గ్రామంలో నృసింహసరస్వతిగా అవతరించారు.

**నిర్గుణ పాదుకలు ప్రతిష్ఠ**

నృసింహ సరస్వతిగా స్వామి వారు మహారాష్ట్రలో సంచారం చేస్తూ కృష్ణ పంచ గంగా సంగమం నర్సోబావాడి అనే గ్రామంలో నివసించి అనేకమంది భక్తులను రక్షించి దత్త దీక్ష అనుగ్రహించారు. అక్కడ దత్త భక్తులను అనుగ్రహించడం కోసం తన నిర్గుణ పాదుకలు ప్రతిష్ఠ చేశారు. తరువాత సాంగ్లీ జిల్లాలోని ఔదుంబర క్షేత్రంలో కొంతకాలం నివసించారు. అక్కడ కాలం దత్త భక్తులను అనుగ్రహించిన తరువాత సమీపంలో గాణగాపురంలో గురుపాదుకలు ప్రతిష్ఠ చేశారు.

**అవతార సమాప్తి**

గాణగాపురంలో గురుపాదుకలు ప్రతిష్ఠ చేశాక కొంతకాలం దేశ సంచారం చేస్తూ చివరకు

# భారత ఆటోమొబైల్ రంగంలో సరికొత్త విప్లవం





దేశీయ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ 100 శాతం ఇథనాల్ (జు100)పై నడవగలిగే మొట్టమొదటి ఫ్లెక్స్-ఫ్యూయల్ మోటార్‌సైకిల్‌ను జూన్ 3, 2026న విడుదల చేయనుంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, హర్దీప్ సింగ్ పూరి పాల్గొననున్నారు. ప్రస్తుతం భారత మార్కెట్లో జు20 ఇంధనంతో నడిచే వాహనాలు అందుబాటులో ఉండగా, పాత వాహనాలు కేవలం జు10 లేదా జు5 ఇంధన పరిమితికే పరిమితమయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వం జు20 ప్రమాణాన్ని జు100 అనుకూలత స్థాయికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఇంధనం పేరును బట్టి ఇది స్వచ్ఛమైన ఇథనాల్ అనిపించినప్పటికీ, వాస్తవానికి ఇందులో 93 నుంచి 93.5 శాతం ఇథనాల్, సుమారు 5 శాతం పెట్రోల్, అలాగే 1.5 నుంచి 2 శాతం వరకు కో-సాల్వెంట్స్, ఇతర సంకలితాలు () ఉంటాయి. 2021లో పూణెలోని కొన్ని స్టేషన్లలో పైలట్ ప్రాజెక్ట్ (పరీక్షాత్మక) అమ్మకాల తర్వాత, 2024లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఖాజా) భారతదేశంలో జు100 ఇంధనాన్ని వాణిజ్యపరంగా విడుదల చేసింది. ఇది మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, ఢిల్లీలోని 183 రిటైల్ అవుట్‌లెట్లలో అందుబాటులోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా, జాతీయ స్థాయిలో ఈ జు100 ఇంధనాన్ని విస్తృతంగా వినియోగిస్తున్న ఏకైక దేశం బ్రెజిల్ మాత్రమే. స్వీడన్ వంటి దేశాలు జు85 ఇంధనాన్ని స్వీకరించగా, మెజారిటీ యూరోపియన్ దేశాలు జు10, జు5 వంటి తక్కువ ఇథనాల్ మిశ్రమాలనే ఉపయోగించడం కొనసాగిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో హీరో మోటోకార్ప్ జు100 మోటార్‌సైకిల్ లాంచ్ భారత ఆటోమోటివ్ పరిశ్రమలో ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలో జు100 ఇంధన మద్దతుతో వస్తున్న మొట్టమొదటి మోటార్?సైకిల్ ఇదే. కంపెనీ ఈ మోటార్‌సైకిల్ పేరును ఇంకా ధృవీకరించనప్పటికీ, ఇది స్ప్లెండకొనసాగిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో హీరో దర్ లేదా ఎఖీ డీలక్స్ మోడళ్లలో ఒకదాని ఆధారంగా ఉంటుందని భావిస్తున్నారు. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో హీరో మోటోకార్ప్ ఎఖీ డీలక్స్ ఫ్లెక్స్-ఫ్యూయల్ వెర్షన్‌ను ప్రదర్శించింది. ఇది ఇథనాల్‌తో నడిచే వాహనాలను ప్రోత్సహించాల నే ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా, త్వరలోనే ఈ బైక్‌ను మార్కెట్లోకి తీసుకురానున్నట్లు సూచించింది. ప్రస్తుతం భారతదేశంలో ఒకే ఒక్క ఫ్లెక్స్-ఫ్యూయల్ మోటార్‌సైకిల్ అందుబాటులో ఉంది. అదే 'సుజుకి జిక్సర్ 250 ఫ్లెక్స్ ఫ్యూయల్ వేరియంట్' అయితే ఇది 'జు85' ఇంధనంతో నడుస్తుంది. అంటే ఇందులో 85 శాతం ఇథనాల్, 15 శాతం పెట్రోల్ మిశ్రమాన్ని వాడుతారు. గతంలో హోండా కంపెనీ కూడా 'హోండా జదీ300ఖీ ఫ్లెక్స్ ఫ్యూయల్' పేరుతో జు85 బైక్‌ను మార్కెట్లోకి తెచ్చింది. కానీ, ఆ తర్వాత ఆ ఫ్లెక్స్ ఫ్యూయల్ మోడల్‌తో పాటు దాని సాధారణ (స్టాండర్డ్) పెట్రోల్ మోడల్ అమ్మకాలను కూడా కంపెనీ నిలిపివేసింది. దిలా ఉండగా, నాలుగు చక్రాల వాహన విభాగంలో 100 ఇంధనంతో నడిచే భారతదేశపు మొట్టమొదటి ఫ్లెక్స్-ఫ్యూయల్ వెహికల్ మారుతి సుజుకి నుంచి రానుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న భారతదేశంలో దీన్ని లాంచ్ చేయనున్నారు. మారుతి సుజుకి ఈ వాహనం పేరును ఇంకా వెల్లడించనప్పటికీ, ఈ టె

# జుట్టు ఎక్కువగా రాలిపోతోందా - ఈ ఆయుర్వేద చిట్కాలు మేలు చేస్తాయట!




కేవలం అనారోగ్య సమస్యలకు పరిష్కారాలు మాత్రమే కాదు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే విషయాన్ని కూలంకశంగా పేర్కొంది ఆయుర్వేద శాస్త్రం. కేవలం ఆరోగ్య పరంగా మాత్రమే కాదు జుట్టు సమస్యలకు ఆయుర్వేదంలో చికిత్సలు ఉన్నాయి. ఈ క్రమంలోనే జుట్టు రాలడం తగ్గి, ఒత్తుగా, పొడవుగా పెరగడానికి ఉపయోగపడే కొన్ని ముఖ్యమైన ఆయుర్వేద చిట్కాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం!నూనెతో మసాజ్ : క్రమం తప్పకుండా తలను నూనెతో మసాజ్ చేయడం అనేది ఆయుర్వేదంలో అత్యంత ఉత్తమమైన అలవాటు. దీని వల్ల జుట్టుకే కాకుండా మొత్తం శరీరానికి, మనస్సుకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు చేకూరుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొబ్బరి, నువ్వులు లేదా బాదం నూనెతో మసాజ్ చేయడం వల్ల తలలో రక్త ప్రసరణ మెరుగవుతుందని చెబుతున్నారు. ఫలితంగా, కుదుళ్లకు అవసరమైన పోషకాలు అంది, జుట్టు రాలడం తగ్గిపోతుందని పేర్కొంటున్నారు. అలాగే, జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం లాంటి సమస్యలు తగ్గుతాయని తెలియజేస్తున్నారు. కొబ్బరి నూనె వెంట్రుకలపై ఒక రక్షణ పొరను ఏర్పరిచి, క్యూటికల్ (వెంట్రుక పైపొర)ను మూసివేయడం ద్వారా హెర్బల్ హెయిర్ రిన్స్ : తలస్నానానికి శీకాకాయ్, కుంకుడుకాయలు, ఉసిరికాయ వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం వల్ల స్కాల్ప్ ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి స్కాల్ప్ జూఎ స్థాయిని సమతుల్యం చేయడానికి, చుండ్రును నియంత్రించడానికి సహాయపడతాయని అంటున్నారు. అంతేకాదు, కురులను సహజంగా మృదువుగా, ఆరోగ్యంగా ఉంచుతాయట. సమతులాహారం, నీరు : విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు తగినంత నీరు తాగడం వల్ల జుట్టుకు లోపలి నుంచి పోషణ అందుతుందని నిపుణులు చెబుతున్నారు. గింజలు, విత్తనాలు, ఆకుకూరలు, పండ్ల వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు దృఢంగా ఉంటుందని అంటున్నారు. అలాగే, చిన్నవయసులోనే జుట్టు తెల్లబడకుండా ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల జుట్టు మందం, స్థితిస్థాపకతకు తోడ్పడుతుందని వివరిస్తున్నారు. డ్రైయర్ వద్దు : హీట్ స్టైలింగ్ పరికరాలు జుట్టును తాత్కాలికంగా అందంగా మార్చినప్పటికీ, తీవ్రచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, మైన వేడివల్ల జుట్టులోని సహజ తేమ, కెరాటిన్ ప్రొటీన్ దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం, విపరీతంగా రాలిపోతుందని హెచ్చరిస్తున్నారు. అందుకే, తలస్నానం చేసిన తర్వాత జుట్టును ఫ్యాన్‌చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ? గాలికే ఆరనివ్వాలని సూచిస్తున్నారు. హెయిర్ డ్రయర్ వాడడం హెయిర్ స్టైల్స్ : జుట్టును బిగుతుగా లాగి వివిధ హెయిర్? స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లు బలహీనపడతాయ ట. దీంతో జుట్టు ఎక్కువగా రాలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఇంట్లో ఉన్నప్పుడు లేదా రాత్రి పడుకునే ముందు జుట్టును లూజ్?గా జడ వేసుకోవడం చాలా మంచిదని అంటున్నారు. ఇది జుట్టు చిక్కుబడకుండా, రాలిపోకుండా చేస్తుందని తెలియజేస్తున్నారు. తగినంత నిద్ర, ఒత్తిడి నిర్వహణ : నిద్ర, మానసిక ప్రశాంతత అనేవి కేవలం ఆరోగ్యానికే కాదు, ఒత్తుగా పెరిగే జుట్టుకు కూడా అత్యంత ముఖ్యమంటున్నారు నిపుణులు . మానసిక ఒత్తిడి పెరిగినప్పుడు శరీరంలో కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయట. ఇవి జుట్టు కుదుళ్లను బలహీనపరచడం, జుట్టు రాలడానికి, తెల్లబడటానికి కారణమవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, లోతైన శ్వాస వంటి పద్ధతులు ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోవడాన్ని తగ్గిస్తాయని సూచిస్తున్నారు. అలాగే, సాధారణ ఆరోగ్యాన్ని మెరుగుపరుసాయని సలహా ఇస్తున్నారు. సూర్యరశ్మి నుంచి రక్షణ : సూర్యుడి నుంచి చ్చే అతినీలలోహిత కిరణాలు జుట్టులోచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ని కెరాటిన్ ప్రొటీన్?ను దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. దీంతో జుట్టు పొడిబారడం, రంగు మారిపోవడం, చిట్లిపోతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో జుట్టుకు నూనెను రాసుకోవడం, టోపీలు లేదా స్కార్ఫ్?లు ధరించడం వల్ల కురులకు యూవీ కిరణాల నుంచి రక్షణ లభిస్తుందని సూచిస్తున్నారు. తద్వారా జుట్టు రంగు మారకుండా ఉంటుందని ఎచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, లహా ఇస్తున్నారు. చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఈ గుడిలో "నాణేలే" ప్రసాదం! - సిరిసంపదలు లభిస్తాయని నమ్మకం



ఏదైనా దేవాలయానికి వెళ్తే అక్కడ కొలువైన దేవతామూర్తిని దర్శించుకుంటాం. ఆ తర్వాత అక్కడ ప్రసాదంగా అందించే లడ్డూ, పులిహోర, పొంగలి వంటి ప్రసాదాలను స్వీకరిస్తాం. అన్ని దేవాలయాల్లోనూ ఇదే పద్ధతి ఉంటుంది. అయితే ఇప్పుడు చెప్పుకోబోయే గుడిలో మాత్రం ప్రసాదంగా నాణేలను ఇస్తుంటారు. పైగా ఆ నాణేలను సాక్షాత్తూ మహాలక్ష్మి స్వరూపంగా భావిస్తారు! ఇంతకీ ఆ గుడి ఎక్కడ ఉంది? విశిష్టతలేంటి? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం. నాణేలను ప్రసాదంగా పంచే ఆచారం రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ జిల్లాలో బానోడా బాలాజీ ఆలయంలో ఉంది. పంచముఖి హనుమాన్?తోపాటు లక్ష్మీరాణి / సిద్ధిధాత్రి దేవి, శ్రీ కృష్ణుడు - జగన్నాథ స్వామి, రామ్ - జానకి మందిరం సహా ఎంతో మంది దేవతామూర్తులు కొలువైన ఈ ఆలయంలో.. భక్తులు కానుకగా సమర్పించిన చిల్లర పైసలనే మళ్లీ ప్రసాదంగా ఇచ్చే సంప్రదాయం ఉంది. ఇలా ఇచ్చిన డబ్బులను భక్తులు తమ ఇంట్లోని బీరువాల్లో లేదా వ్యాపార సంస్థల్లోని గల్లా పెట్టెల్లో భద్రంగా దాచుకుంటారు. ప్రసాదంగా ఇచ్చిన డబ్బులను ఖర్చు చేయకుండా భద్రంగా దాచిపెట్టుకుంటే, ఆ ఇంట్లో లక్ష్మీదేవి కొలువై ఉంటుందని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, వ్యాపారాల్లో అపారమైన లాభాలు వస్తాయని బలంగా విశ్వసిస్తారు. అందుకే, ఆ నాణేలను లక్ష్మీ ప్రసాదంగా భావిస్తూ భద్రంగా దాచుకుంటుంటారు. ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. కోరుకున్న కోరికలు నెరవేరిన తర్వాత భక్తులు మళ్లీ ఈ ఆలయానికి వస్తారట. రావడమే కాకుండా ప్రసాదంగా పొందిన ఆ సొమ్ముకు, మరికొన్ని డబ్బులను అదనంగా జోడించి తిరిగి స్వామివారి హుండీలో సమర్పిస్తారు. ఇది ఒక రకమైన "దైవిక పెట్టుబడి" లాంటిదని స్థానికులు చెబుతున్నారు. ఈ పద్ధతి వల్ల ఆలయానికి వచ్చే ఆదాయం పెరగడమే కాకుండా, పేద ధనిక భేదం లేకుండా అందరికీ అమ్మవారి ఆశీస్సులు అందుతాయని నమ్ముతారు. భక్తికి ప్రతిరూపంగా బనోడా బాలాజీ: ఇక్కడ ఇంకో ఆసక్తికర విషయం ఏంటంటే ఈ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి సంవత్సరమూ పెరుగుతూనే ఉంది. కేవలం ప్రసాదంగా ఇచ్చే డబ్బు కోసమే కాకుండా, ఆ స్వామిని దర్శించుకుంటే కష్టాలన్నీ తొలగిపోతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందనే నమ్మకంతో వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఇలా ప్రసాదంగా డబ్బును ఇచ్చే సంప్రదాయం దేశంలోని మరే ఇతర ఆలయంలోనూ కనిపించకపోవడంతో.. బానోడా బాలాజీ ఆలయం ఆధ్యాత్మిక రంగంలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందిందని అంటున్నారు. ధన ప్రసాదం కేవలం ఆ రోజుల్లో మాత్రమే: అయితే.. ప్రసాదంగా నాణేలు ఇచ్చే పద్ధతి ఏడాదిలో కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుంది. సాధారణ రోజుల్లో ఆలయ ద్వారాలను మూసేసి, శయన ముద్రలో ఉన్న అమ్మవారికి నిత్య పూజలు మాత్రమే చేస్తారు. సంవత్సరంలో కేవలం రెండు ప్రత్యేక రోజుల్లో మాత్రమే ఈ గర్భగుడి తలుపులను భక్తుల దర్శనం కోసం తెరుస్తారు. చైత్ర పూర్ణిమ, కార్తిఉన్న అమ్మవారికి నిత్య పూజలు మాత్రమే క పూర్ణిమ? సమయాల్లో మాత్రమే ఆలయ ప్రధాన పూజారి భక్తులకు పంచమేవా, విభూతితోపాటు హుండీ నుంచి తీసిన కరెన్సీ నోట్లు, నాణేలను ప్రసాదంగా పంపిణీ చేస్తారట. ఇక్కడ ప్రసాదంగా దొరికే ఒక్క రూపాయి అయినా సరే, అది తమ జీవితాలను మారుస్తుందని భక్తులు నమ్ముతారు. ఇక మిగిలిన రోజుల్లో అన్నీ దేవాలయాల మాదిరే ఇతర ఆహార పదార్థాలను ప్రసాదంగా పెడుతుంటారు.

# విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

- వానాకాలంకి సరిపడ విత్తనాలను అందుబాటులో ఉంచాలి
- డీలర్స్ అందరు స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులు మైంటైన్ చేయాలి
- రైతులు తొందరపడి పొడి దుక్కిలో పత్తి విత్తనాలు వేసుకోకూడదు.
- లైసెన్స్ కలిగిన డీలర్స్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 4:** ములకలపల్లి మండలంలోని పలు విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబు రావు మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు. విత్తన దుకాణలలో ఉన్న వరి మరియు పత్తి విత్తనాలకు సంబం దించిన స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్లు, సోర్స్ సర్టిఫికెట్లు తనిఖీ చేసారు. డీలర్స్ అందరు తప్పకుండ స్టాక్ రిజిస్టర్లు, సోర్స్ సర్టి ఫికెట్లు, స్టాక్ బోర్డులు మైంటైన్ చేయాలని తెలియజే సారు. డీలర్స్ అందరు కొనుగోలు చేసిన రైతులకి తప్పని సరిగా బిల్లు జారీ చేయాలని సూచించారు. ఎవరైనా డీలర్లు నియమ నిబంధనలను అతిక్రమించినట్లయితే విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటాం అని తెలియజేసారు. రైతులు విత్తనాలను ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందిన అధికృత విత్తన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని మరియు విధిగా బిల్లులు తీసుకోవాలని కోరారు.రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తొందర పడి పొడి దుక్కిలో పత్తి విత్తనాలను వేసుకోకూడదని అలా వేసినట్లయితే విత్తనం యొక్క మొలక శాతం తక్కువుగా రావడం జరిగి దిగుబడులు తగ్గే అవకాశం ఉందని సూచిం చారు. వర్షపాతం 60-70 మిలిమిటర్లు పడిన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలు వేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా లూజు విత్తనాలు గాని లేబుల్ లేకుండ గాని అమ్మినట్లుతే వాటిని కొనుగోలు చేయరాదని, వెంటనే వ్యవసాయ మరియు పోలీస్ శాఖ అధికారులకు తెలియజే యాలని సూచించారు. అదేవిధంగా గ్లైపోసెట్ నిషేధిత బిజీ -3 పత్తి విత్తనాలను రైతులు కొనుగోలు చేయకూడదని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేయడం నా బాధ్యత: జూపల్లి




**అశ్వారావుపేట, జూన్ 4:** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన గ్రామసభలో అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ, “అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేయడం నా బాధ్యత” అని అన్నారు.
అలాగే, “మీరు నన్ను నమ్మి గెలిపించారు. మీరు నాపై ఉంచిన నమ్మకానికి నేను న్యాయం చేస్తాను. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబం సమస్యను ఎమ్మెల్యే దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు అయ్యేలా నిరంతరం కృషి చేస్తాను” అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి మండల ప్రెసిడె ంట్ చెన్నంశెట్టి సత్యనారాయణ కౌన్సిలర్ డేరింగ్ ప్రసాద్ తుమ్మ రాంబాబు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ మహాత్మ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజు కౌన్సిలర్ చెన్నం శెట్టి శ్రీను కొట్టే సునీత కొట్టే అనిల్ తోకల సురేష్ ప్రభుత్వ అధికారులు మరియు మున్సిపాలిటీ ప్రజలు పాల్గొన

# వెంకట్ డాన్స్ అకాడమీ డాన్స్ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ ఆకుల లక్ష్మీ

**ఇల్లందు న్యూస్,:-** ఇల్లందు పట్టణానికి చెందిన వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, విబిసిసి యూత్ సహకారంతో నిర్వహించనున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీల బ్రోచర్‌ను ప్రముఖ విద్యావేత్త, సామాజిక సేవకురాలు డాక్టర్ ఆకుల లక్ష్మీ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల లక్ష్మీ మాట్లాడుతూ, యువతలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి డాన్స్ పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నేటి తరం పిల్లలు విద్యతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని సూచించారు.కళాకారులను ప్రోత్సహించేందుకు వెంకట్ డాన్స్ అకాడమీ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భముగా రెండు తెలుగు రాష్ట్రల రాష్ట్రస్తాయి నృత్య పోటీల నిర్వాహకులు ప్రముఖ నృత్య కళాకారులు కదారి వెంకట్ మాట్లాడుతూ డాక్టర్ ఆకుల లక్ష్మీ బట్టర్ ఫ్లైస్పెషల్ వింగ్స్ సంస్థ వ్యవస్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్‌గా, రిగ్వేద స్కూల్ ఆఫ్ ఎక్షలెన్స్ వ్యవస్థాపకురాలు కరస్పాండెంట్‌గా సేవలందిస్తూ విద్యా, సామాజిక రంగాల్లో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఆంకాలజీ (ఆంకాలజీ ) విభాగంలో పరిశోధకురాలిగా కూడా సేవలందిస్తున్నారని




అలాంటి ప్రముఖ విద్యావేత్త రాష్ట్రస్తాయి నృత్య పోటీల బ్రోచర్ ను ఆవిష్కరించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.
వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీలు జూన్ 14న ఇల్లందులోని సీ ఇ ఆర్ క్లబ్ ప్రాంగణంలో జరగనున్నట్లు నిర్వాహకులు కదారి వెంకటేష్ ,సాయి మాస్టర్ తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో టచ్ స్టూడియో అధినేత రాకేష్ రెడ్డి మీరా, షబ్బీర్ , ఇల్లందు సీనియర్ డాన్స్ మాస్టర్ రాజేష్ మాస్టర్ ,కళాకారులు, యువజన ప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కాంట్రాక్టు డ్రైవర్ల సీఎం పిఎఫ్ లెక్కలు తేల్చండి

**- షేక్ యాకుబ్ షావలి రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్**




**ఇల్లందు న్యూస్,:-** ఇల్లందు సింగరేణి వైసిఓ క్లబ్బులో సీఎం పిఎఫ్ త్రైపాక్షిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఎంపీఎఫ్ కమిషనర్ కనకమ్మ,
ఎస్ ఓ టు జి ఎం రామస్వామి వారి యొక్క అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ సీఎం పిఎఫ్ అధికారులతో పాటు సింగరేణి అధికారులను ఆయన నిల దీశారు. డ్రైవర్ల జీతం నుండి నెల నెల కట్ చేసిన సొమ్ము ఎవరి దగ్గర ఉందని ఎందుకు జమ చేయడం లేదని అసలు డబ్బులు ఎక్కడ ఉన్నాయని ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. పిఎఫ్ కమిషనర్ మాట్లాడుతూ సింగరేణి 2024 వివి స్లిప్స్ ఇవ్వలేదని 25 -26 సంవత్సరమునకు డబ్బులు పంపలేదని వారన్నారు.యాకూబ్షావలి మాట్లాడుతూ
సింగారేనీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇవాల డ్రైవర్ల డబ్బుల రికార్డులు ఎక్కడున్నాయో అని సివిల్ ఫైనాన్స్ వారు ప్రశ్నించుకోవడం జరిగిందన్నారు.
ఏది ఏమైనప్పటికీ వెంటనే డ్రైవర్ల సీఎం పిఎఫ్ డబ్బులతో పాటు కాంట్రాక్టు కార్మికులు సివిక్ తదితర రంగాల కార్మికుల 2025 -26 సంవత్సరానికి డబ్బులు అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 2023 కు సింగరేణి పంపించిన సీఎం పిఎఫ్ ఆఫీసుకు వారి బ్యాలెన్స్ చూపించాలని కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఎస్ ఓ టు జి ఎం కు కూడా తొందరగా సివిల్ ఫైనాన్స్ అధికారుల సమావేశాన్ని జరిపి లెక్కలు తేల్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ తుకారాం వారి అధికారులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ నాయకులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇబ్రహీం డిమాండ్**






**ఇల్లందు న్యూస్ :-** ఇల్లందు మండల కేంద్రంలో నివసిస్తున్న ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగ పనిచేస్తున్న మహ మ్మ ద్ ఇబ్రహీం ఇల్లందు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి ముస్లిం సోదరుల సంక్షేమానికి అనేక సంవత్సరాలుగా పనిచే స్తున్నారు. గురువారం అక్షరం కలం ప్రతినిధితో మాట్లాడుతూ గడిచిన పదేళ్ల కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో, ఎవరూ బయటకు రాని పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించిన మైనార్టీ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇబ్రహీం డిమాండ్ చేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి మైనార్టీ నాయకులు చేసిన సేవలను గుర్తుచేశారు.గత బీఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వ పదేళ్ల పాలనలో అధికార బలంతో మైనార్టీ నాయకులను అనేక ఇబ్బందులకు గురిచేసినప్పటికీ భయపడకుండా, ఎదురొడ్డి నిలబడి పోరాడిన ఘనత జిల్లా నాయకులదన్నారు. కాంగ్రెస్ పార్టీకి
కష్టకాలంలో అండగా నిలిచిన ముస్లీమ్ నాయకులు
జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి, మైనార్టీల అభ్యున్నతికి పాటుపడటమే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంలో కీలక భాగస్వామ్యులైన మైనార్టీ నాయకులకు అధిష్టానం తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోలేని సమయంలో పార్టీ జిల్లాలోని ముస్లీమ్ సోదరులను సోదర కుటుంబ సభ్యులను
మహ్మద్ ఖాన్ (కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు)మహమ్మద్ ఇబ్రహీం (జిల్లా మైనార్టీ సెక్రటరీ)
పార్టీ కోసం నిబద్ధతతో, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసిన ఈ ఇద్దరు నాయకుల సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించాలని ఇబ్రహీం కోరారు. రాబోయే నామినేటెడ్ పదవుల కేటాయింపులో వీరికి సముచిత స్థానం కల్పించి, జిల్లా మైనార్టీల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఆరోగ్య పద్ధతులను ఫాలో అవుతున్నారా.. అయితే జాగ్రత్త.

సోషల్ మీడియా యుగంలో ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలు, ట్రెండ్‌లు, తక్షణ ఫలితాలు ఇస్తాయనే వాదనలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ ఆరోగ్యం లేదా గట్ హెల్త్‌కు సంబంధించిన అనేక సలహాలు సోషల్ మీడియా వేదికలపై వైరల్ అవుతున్నాయి. అయితే వాటిలో ప్రతి ట్రెండ్‌కు శాస్త్రీయ ఆధారాలు ఉండవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంటర్నెట్‌లో విస్తృతంగా ప్రచారం పొందుతున్న కొన్ని గట్ హెల్త్ ట్రెండ్‌లు వాస్తవానికి ప్రయోజనాల కంటే సమస్యలను ఎక్కువగా కలిగించే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఫైబర్ మ్యాక్సింగ్ పేరుతో ఒకేసారి అధిక మొత్తంలో ఫైబర్ తీసుకోవడం ప్రారంభిస్తున్నారు. సైలియం, ఇన్యులిన్, చియా గింజలు వంటి ఫైబర్ అధికంగా ఉండే పదార్థాలను ఒకే స్మూతీలో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని భావిస్తున్నారు. అయితే ఒక్కసారిగా అధిక ఫైబర్ తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. గట్ మైక్రోబయోమ్ కొత్త ఆహార మార్పులకు అలవాటు పడేందుకు సమయం అవసరం. అందుకే ఫైబర్ మోతాదును క్రమంగా పెంచుకోవడం మంచిది.
పచ్చి పాలు వద్దు..మరోవైపు ప్రతి వంటకాన్ని బీఫ్ టాలోలో వండే అలవాటు కూడా సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందుతోంది. అయితే ఇందులో సంతృప్త కొవ్వులు అధికంగా ఉండటంతో అధిక మోతాదులో తీసుకుంటే గట్‌లో హానికరమైన బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా పేగుల రక్షణ వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది. పాశ్చరైజ్ చేయని పచ్చి పాలు గట్ ఆరోగ్యానికి మేలు చేస్తాయనే నమ్మకం కూడా ఇటీవలి కాలంలో బాగా వ్యాపించింది. అయితే ఇలాంటి పాలలో సాల్మొనెల్లా, ఈ-కోలి, లిస్టీరియా వంటి ప్రమాదకర బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. ఇవి తీవ్రమైన జీర్ణ సంబంధిత ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతాయి. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, బలహీన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.క్లోరోఫిల్ వాటర్ సేఫ్ కాదు..అలాగే గట్ డీటాక్స్ పేరుతో క్లోరోఫిల్



వాటర్ తాగడం కూడా ఇటీవల ట్రెండ్‌గా మారింది. అయితే మన జీర్ణవ్యవస్థకు ప్రత్యేకంగా డీటాక్స్ అవసరం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్లోరోఫిల్ వాటర్ వల్ల గట్ ఆరోగ్యం మెరుగుపడుతుందనే అంశానికి సరైన శాస్త్రీయ ఆధారాలు లేవు. దీనికి బదులుగా సహజ కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవడం మరింత ప్రయోజనకరం. సోషల్ మీడియాలో వైరల్ అయిన బీన్‌టాక్ ఛాలెంజ్ లో రోజుకు రెండు కప్పుల బీన్స్ తినాలని ప్రోత్సహిస్తున్నారు. బీన్స్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉండటం నిజమే అయినప్పటికీ, ఒక్కసారిగా అంత మోతాదులో తీసుకోవడం చాలామందిలో కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల బీన్స్ వినియోగాన్ని కూడా క్రమంగా పెంచుకోవడం ఉత్తమం.హెర్బల్ ఉత్పత్తులు..ఇక పారాసైట్ క్లెన్స్ పేరుతో మార్కెట్లో లభించే కొన్ని హెర్బల్ ఉత్పత్తులు కూడా విస్తృత ప్రచారం పొందుతున్నాయి. సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో కనిపించే చాలా జీర్ణ సమస్యలకు పరాన్నజీవులు కారణం కావు. ఇలాంటి క్లెన్స్ ఉత్పత్తులు పేగులను చికాకు పెట్టడమే కాకుండా, పోషకాహార లోపాలకు కూడా దారితీసే అవకాశం ఉంటుంది. గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సోషల్ మీడియాలో కనిపించే ప్రతి ట్రెండ్‌ను అనుసరించాల్సిన అవసరం లేదు. శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఆహారపు అలవాట్లు, సమతుల ఆహారం, తగినంత నీరు, క్రమమైన వ్యాయామం వంటి దీర్ఘకాలిక ఆరోగ్యకరమైన పద్ధతులే జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# వృద్ధాప్యంలో బీట్ రూట్ జ్యూస్ తాగితే ఎంతో మేలు.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..

వృద్ధాప్యంలో అధిక రక్తపోటు అత్యంత సాధారణంగా కనిపించే ఆరోగ్య సమస్యల్లో ఒకటి. ఇది గుండె జబ్బులు, పక్షవాతం, ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. సాధారణంగా మందులు, జీవనశైలి మార్పులు రక్తపోటు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, కొన్ని ఆహార పదార్థాలు కూడా అదనపు ప్రయోజనాలు అందించగలవా అనే అంశంపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నిర్వహించిన ఒక అధ్యయనం బీట్‌రూట్ జ్యూస్ వృద్ధుల్లో రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుందని సూచించింది. ఈ పరిశోధనలో మొత్తం 75 మంది పాల్గొన్నారు. వీరిలో కొందరు 30 సంవత్సరాల లోపు వయస్సు కలిగినవారు కాగా, మరికొందరు 60 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. ఆహారంలో ఉండే నైట్రేట్లు రక్తపోటుపై ఎలాంటి ప్రభావం చూపుతాయో, వయస్సును బట్టి దాని ప్రభావంలో ఎలాంటి తేడాలు ఉంటాయో తెలుసుకోవడం ఈ అధ్యయనం లక్ష్యంగా నిర్ణయించుకున్నారు.
బీట్ రూట్ జ్యూస్ తాగిన వారిలో..పరిశోధనలో భాగంగా పాల్గొన్నవారికి రెండు వారాల పాటు రోజుకు రెండు సార్లు నైట్రేట్‌లతో సమృద్ధిగా ఉండే సాంద్రీకృత బీట్‌రూట్ జ్యూస్ ఇచ్చారు. మరో రెండు వారాల కాలంలో నైట్రేట్లు తొలగించిన ప్లాసీబో జ్యూస్ అందించారు. ఈ రెండు దశల మధ్య విరామ కాలాన్ని కూడా పాటించారు, తద్వారా ఫలితాల కచ్చితత్వం




మెరుగుపడింది. అధ్యయన ఫలితాల ప్రకారం నైట్రేట్‌లు అధికంగా ఉన్న బీట్‌రూట్ జ్యూస్ తాగిన వృద్ధుల్లో రక్తపోటు స్థాయిలు తగ్గినట్లు గుర్తించారు. అయితే యువకుల్లో ఇదే స్థాయిలో మార్పులు కనిపించలేదు. వయస్సు పెరిగేకొద్దీ శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి తగ్గిపోవడం దీనికి ఒక కారణమై ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. బీట్‌రూట్‌లో సహజసిద్ధంగా నైట్రేట్‌లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోకి వెళ్లిన తర్వాత నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను సడలించి విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఫలితంగా రక్తప్రసరణ మెరుగుపడి రక్తపోటు స్థాయిలు తగ్గే అవకాశం ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో నైట్రిక్ ఆక్సైడ్ ప్రాధాన్యత ఇప్పటికే శాస్త్రీయంగా నిర్ధారణ అయింది.ఈ అధ్యయనంలో మరో ఆసక్తికర అంశం నోటి లోపల ఉండే బ్యాక్టీరియా పాత్ర. మనం తీసుకునే నైట్రేట్‌లను శరీరం వినియోగించగల రూపంలోకి మార్చడంలో కొన్ని ప్రయోజనకర బ్యాక్టీరియా సహాయపడతాయి. వయస్సు పెరుగుతున్న కొద్దీ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల వృద్ధుల్లో బీట్‌రూట్ జ్యూస్ ప్రభావం ఎక్కువగా కనిపించి ఉంటుందని పరిశోధకులు పేర్కొంటున్నారు.మంచి బ్యాక్టీరియా పెరుగుదల..పరిశోధనలో బీట్‌రూట్ జ్యూస్ తీసుకున్న తర్వాత నోటి మైక్రోబయోమ్‌లో మార్పులు చోటుచేసుకున్నట్లు కూడా గుర్తించారు. కొన్ని బ్యాక్టీరియా సమూహాల స్థాయిలు తగ్గగా, నైట్రేట్‌లను సమర్థవంతంగా మార్చడంలో సహాయపడే ప్రయోజనకర బ్యాక్టీరియా పెరిగినట్లు వెల్లడైంది. దీనివల్ల శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి మెరుగుపడే అవకాశం ఉంటుంది. అయితే బీట్‌రూట్ జ్యూస్‌ను రక్తపోటు మందులకు ప్రత్యామ్నాయంగా పరిగణించకూడదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ అధ్యయనం పరిమిత సంఖ్యలో వ్యక్తులపై మాత్రమే జరిగినందున, మరింత పెద్ద స్థాయి పరిశోధనలు అవసరమని పేర్కొంటున్నారు. అయినప్పటికీ నైట్రేట్‌లు అధికంగా ఉండే కూరగాయలను ఆహారంలో చేర్చడం ఆరోగ్యకరమైన అలవాటుగా చెబున్నారు. బీట్‌రూట్‌తోపాటు పాలకూర, అరుగులా ఆకులు, కేల్, సెలరీ, సోంపు వంటి కూరగాయల్లో కూడా నైట్రేట్‌లు సమృద్ధిగా ఉంటాయి.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

- సినిమా స్టైల్లో దొంగతనాలు
- దొంగసొమ్ముతో సేవా కార్యక్రమాలు
- దొంగకు అండగా బంగారు షాపుల యజమాన్యం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ



**వికారాబాద్ జూన్ 5 :** తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దొంగ తనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసిన వికారాబాద్ పోలీసులు, అంతరాష్ట్ర దొంగ వికాస్ సింగ్ ను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికంఠ నగర్ కాలనీలో గత నెల మే 1న రాత్రి సమయంలో ఒకరి ఇంట్లోకి చొరబడి ఒకటిన్నర తులాల బంగారు ఆభరణాలు, రూ. 2,10,000 నగదును అపహ రించిన చోరీ కేసును పోలీసులు అత్యంత సమర్థవంతంగా ఛేదించారు. బాధితుల ఫిర్యాదు మేరకు వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకున్న వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ ఇన్స్పెక్టర్ రఘుకుమార్ ల నేతృత్వంలోని ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారం, నేరస్థుల కదలికలను సిసి కెమె రాల ఆదారాలను విశ్లేషిస్తూ లోతైన దర్యాప్తు చేపట్టిన పోలీ సు లు, చివరకు నేర స్థలంలో సేకరించిన సాంకేతిక సాక్ష్యాల ఆధా రంగా ఈ చోరీకి పాల్పడిన ప్రధాన నిందితుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వికాస్ సింగ్ అలియాస్ తేజా సింగ్, గా గుర్తించారు.

**- సినిమా స్టైల్లో దొంగతనాలు**

**దొంగసొమ్ముతో సేవా కార్యక్రమాలు**

ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారంలోని పోచమ్మ బస్తీ,గాంధీనగర్, సూరారం(సాయిబాబా నగర్) పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న వికాస్ సింగ్, పైకి కూలీ పనులు చేస్తున్నట్లు నటిస్తూ రాత్రి వేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడేవాడు. గతంలో ఇతను దొంగతనం చేసిన ఏరియాలు అయిన నర్సాపూర్, మేడ్చల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని నేరాల్లో ఇతనే దొంగతనం పాల్పడినట్లు సాంకేతిక ఆదారాలు లభించాయి. దీనితో నిందితుడిపై గట్టి నిఘా పెట్టిన జిల్లా పోలీస్ అధికారులు, అర్ధరాత్రి సమయంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు నమ్మలేని నిజాలు వెల్లడించాడు. 16 ఏళ్ల మైనర్ వయసులోనే నేర జీవితాన్ని ప్రారంభించిన ఇతనిపై గతంలో సంగారెడ్డి, బొల్లారం పరిసర ప్రాంతాలలో సుమారు 34 దొంగతనం కేసులు ఉన్నాయి. 2022లో 21 కేసుల్లో సంగారెడ్డి పోలీసులు ఇతడిని అరెస్ట్ చేయగా, జైలు శిక్ష అనుభవించి 2024 జూన్ 26 నాడు జైలు నుండి విడుదలయ్యాడు. అయినప్పటికీ ఇతని ప్రవర్తనలో మార్పు రాకపోగా, తిరిగి వికారాబాద్ జిల్లా, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పరిధుల్లో మొత్తం 27 దొంగతనాలకు పాల్పడి 157 తులాల బంగారం, 256 తులాల వెండి, రూ. 8,22,500 నగదును దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. దొంగతనం ద్వారా వచ్చిన డబ్బుతో నిందితుడు జల్సాలు చేయడమే కాకుండా, తన స్వగ్రామంలో ప్రజలకు 'హెల్పింగ్ హ్యాండ్'అనే ఎన్‌జిఓ పేరుతో డబ్బులు స్కూల్స్ లో బ్యాగులు, నోట్ బుక్ లు పంచుతూ, స్నేహితులను విహారయాత్రలకు తీసుకెళ్తూ స్థానికంగా తనపై ఎవరికీ అనుమానం రాకుండా ఒక రకమైన సామాజిక రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకున్నాడు.

**- దొంగకు బంగారు షాపుల యజమాన్యం అండ**

దొంగసొమ్ము ద్వారా ఎక్కువ లాభాలకు అలవాటు పడ్డ బంగారం షాప్ యజమానులు ఇతర రాష్ట్రాలలో దొంగతనాలు చేసి తమ కు బంగారం అమ్మితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని, తనను ప్రోత్సహించారని నిందితుడు ఒప్పుకున్నాడు. తన దగ్గర డబ్బులు లేకపోయినా ముందే డబ్బులు ఇచ్చి మరి నేరాలకు పురికొల్పేవారని, ఒకానొక దశలో తను దొంగతనాలు చేయడానికి భయపడితే, పైన పేర్కొన్న యజమానులందరూ తలా రూ. 10,000 చొప్పున మొత్తం 40,000 రూపాయాలు ఇచ్చి అక్రమంగా తుపాకి కొనడానికి కూడా ప్రోత్సహించారని, వారి ప్రోత్సాహం తోనే ఒక తుపాకి కొనడం జరిగింది అని నిందితుడు సంచలన నిజాలు వెల్లడించాడు. నిందితునిపై పాత 34 కేసులు, ఇప్పటి 27 కేసులు కలిపి మొత్తం 61 కేసులు నమోదయ్యాయని ఎస్‌పి తెలిపారు. తేదీ 26.06.2024 నుండి ఇప్పటి వరకు చేసిన నేరాలు ఒప్పుకున్న 27 కేసులలో నేరస్థున్ని అరెస్టు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం నిందితుని నుండి తులంన్నర బంగారం ఆభరణాలు, ఒక తుపాకీ (5ఎంఎం పిస్తోల్) ని పోలీసులు స్వాధీనం చేసుకోని రిమాండ్, కు తరలించినట్టు ఎస్పీ తెలిపారు.

**- డిఎస్పి టీం ను అభినందించిన ఎస్పీ**

అత్యంత ప్రతిభావంతంగా, చాకచక్యంగా వ్యవహరించి అంతర్రాష్ట్ర దొంగను పట్టుకున్న, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్, వారి సిబ్బందిని వికారాబాదు ఎస్‌పి శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించి, రివార్డులను ప్రకటించారు.

# విద్యా వైజ్ఞానిక రాజకీయ రాష్ట్ర స్థాయి శిక్షణ

- విద్యార్థుల సమస్యలపైనే ప్రత్యేక సమావేశం
- ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి.
- ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు

**ఆకాష్ నాయక్**



**కొందుర్గు జూన్ 5 :** పోరాటాలే ఊపిరిగా విద్యార్థి లోకపు హక్కులకై నిరంతర పోరాటం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ గురువారం హైదరాబాదులో నీ మగ్దూం భవన్ హిమాయత్ నగర్ లో మూడు రోజుల ప్రత్యేక శిక్షణ తరగ తులను నిర్వహిస్తుంది. ఏఐ ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ తెలిపారు, విద్యార్థి లోకం ఎదుర్కొ ంటున్న సమస్యలపై పోరాడటం, వారి గళాన్ని వినిపించడం నా బాధ్యత. నేటి నుంచి జూన్ 4, 5, 6 హైదరాబాద్‌లో ప్రారంభమవుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమ కానున్నాయి ఇవి మన పోరాట పంథాను రానున్న రోజుల్లో సమస్యల పై పోరాటశీ మరింత బలోపేతం చేయనున్నాయి. ఏఐఎస్ఎఫ్ ఎప్పటికీ విద్యా వ్యవస్థ. బలోపితం కోసం మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రాజీని పోరాటం చేస్తుంది.:రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమిం చాలి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి!ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి. రాబోయే రోజుల్లో విద్యార్థి లోకానికి అండగా, ప్రజాస్వామ్య విద్యా పరిరక్షణ కోసం మన పోరాటాన్ని మరింత ఉధృతం చేద్దాం! ఆయన మీడియాకు తెలిపారు.

# ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా.. ఈ ఏడాది యోగా దినోత్సవం ప్రత్యేకత ఇదే..

ప్రపంచవ్యాప్తంగా ప్రజల సగటు ఆయుష్షు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్యకరమైన వృద్ధాప్యం అనే అంశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. వృద్ధాప్యంలోనూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ నాణ్యమైన జీవితాన్ని గడపడం నేటి సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటిగా మారింది. ఈ నేపథ్యంలో 2026 అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అనే థీమ్‌ను ప్రకటించారు. వృద్ధాప్యాన్ని ఆరోగ్యంగా, చురుకుగా గడపడంలో యోగా పాత్రను ప్రపంచానికి చాటిచెప్పడమే ఈ అంశం ప్రధాన ఉద్దేశంగా పేర్కొంటున్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు ప్రస్తుతం వృద్ధుల జనాభా పెరుగుదల, జీవనశైలి సంబంధిత వ్యాధులు వంటి సమస్యలను ఎదుర్కొం టున్నాయి. ఈ పరిస్థితుల్లో యోగా కేవలం ఒక వ్యాయామ విధానం మాత్రమే కాకుండా, ఆరోగ్య సంరక్షణలో కీలకమైన సాధనంగా గుర్తింపు పొందుతోంది.వృద్ధుల ఆరోగ్యమే లక్ష్యంగా..శారీరక చురుకుదనం, మానసిక ప్రశాంతత, సామాజిక అనుబంధాలను పెంపొందించడంలో యోగా సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల వృద్ధులు స్వతంత్రంగా, గౌరవప్రదంగా జీవించే అవకాశాలు మెరుగుపడతాయి. యోగా ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి ఉపయోగపడుతుందనే అంశంపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. గత దశాబ్దంలో యోగా, వృద్ధాప్య ఆరోగ్యం సంబంధిత అధ్యయనాల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు సమాచారం. వయస్సు పెరిగే కొద్దీ ఎదురయ్యే శారీరక, మానసిక సమస్యలను తగ్గించడంలో యోగా సానుకూల ప్రభావం చూపుతుందనే అంశంపై శాస్త్రీయ వర్గాల్లో ఆసక్తి పెరుగుతోంది. ఆరోగ్యకరమైన వృద్ధాప్యం అంటే కేవలం ఎక్కువ కాలం జీవించడం మాత్రమే కాదు. మంచి ఆరోగ్యంతో, స్వయం



సమర్థతతో, జీవన నాణ్యతను కాపాడుకుంటూ గడిపే సంవత్సరాలను పెంచడం కూడా అంతే ముఖ్యమని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ దృక్పథానికి యోగా అనువైన సాధనంగా భావిస్తున్నారు.విస్తరిస్తున్న వృద్ధుల ఆరోగ్య రంగం..ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సిల్వర్ ఎకానమీగా పిలవబడుతున్న వృద్ధుల కేంద్రిత ఆర్థిక వ్యవస్థ కూడా వేగంగా విస్తరిస్తోంది. ఆరోగ్య సేవలు, వెల్‌నెస్ కార్యక్రమాలు, సహాయక నివాసాలు, పునరావాస సేవలు, డిజిటల్ హెల్త్, వృద్ధుల సంరక్షణ వంటి రంగాల్లో భారీ వృద్ధి కనిపిస్తోంది. దేశంలో కూడా వృద్ధుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పడుతున్న ఈ ఆర్థిక వ్యవస్థ వేల కోట్ల రూపాయల విలువను కలిగి ఉండగా, రానున్న సంవత్సరాల్లో మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో యోగా కేవలం ప్రజారోగ్య కార్యక్రమంగా మాత్రమే కాకుండా, వృద్ధుల ఆరోగ్య రంగంలో కొత్త ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధికి దోహదపడే శక్తిగా కూడా గుర్తింపు పొందుతోంది. వృద్ధుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యోగా విధానాలు ప్రస్తుతం ప్రోత్సహించబ డుతు న్నాయి. ఇవి శరీర కదలికలు, వంపులు, సమతుల్యత, శ్వాసకోశ ఆరోగ్యం, భావోద్వేగ సంక్షేమాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారిస్తున్నాయి.వృద్ధులకు చేరవవుతున్న యోగా..ప్రతి సంవత్సరం జూన్ 21న మాత్రమే కాకుండా ఏడాది పొడవునా యోగా ను ప్రజల జీవితాల్లో భాగం చేయాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయి. సాంకేతికత ఆధారంగా రూపొందించిన ప్రత్యేక వేదికల ద్వారా రోజు వారీ యోగా సాధనను ప్రోత్సహిస్తున్నారు. అలాగే వృద్ధులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలు, కదలికల పరిమితులు ఉన్నవారిని కూడా యోగా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కుర్చీలో కూర్చుని చేయగలిగే యోగా, తక్కువ శారీరక ఒత్తిడి కలిగిన వ్యాయామాలు, కమ్యూనిటీ వెల్‌నెస్ కార్యక్రమాలు వంటి పద్ధతుల ద్వారా వృద్ధులకు యోగా చేరువవుతోంది. ఒంటరితనం, శారీరక బలహీనత వంటి సమస్యలను ఎదుర్కొంటున్న వృద్ధులకు ఇవి ఉపయోగకరంగా మారుతున్నాయి. 2026 అంతర్జాతీయ యోగా దినోత్సవం థీమ్ ప్రపంచానికి ఒక ముఖ్యమైన సందేశాన్ని అందిస్తోంది. పెరుగుతున్న వృద్ధ జనాభా నేపథ్యంలో యోగా వంటి సులభమైన, అందుబాటులో ఉండే, సమగ్ర ఆరోగ్య పద్ధతులు భవిష్యత్తు ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని ఈ అంశం స్పష్టం చేస్తోంది. ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగా ఒక ప్రభావవంతమైన ప్రాధాన్యం పొందుతోంది.

## బండ్ల గణేష్ వ్యాఖ్యలను ఖండించిన రాజా వరప్రసాద్



**షాద్‌నగర్ జూన్ 5 :** సినీ నిర్మాత, కాంగ్రెస్ నాయకుడు బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రకాశ్ రాజ్ గురించి మాట్లాడే అర్హత బండ్ల గణేష్‌కు లేదని రాజా వరప్రసాద్ విమర్శించారు. కాంగ్రెస్‌లో ఉంటూ గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుతూ తిరుపతికి పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. షాద్‌నగర్ తనదేనని చెప్పుకునే బండ్ల గణేష్, నియోజకవర్గ అభివృద్ధికి ఏమి చేశారని ప్రశ్నించారు. ప్రకాశ్ రాజ్ కనీసం రెండు గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేశారని, అయితే కోట్లాది రూపాయలు సంపాదించిన బండ్ల గణేష్ సమాజానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. షాద్‌నగర్‌పై నిజంగా ప్రేమ ఉంటే ఒక మున్సిపల్ వార్డును దత్తత తీసుకుని అభివృద్ధి చేసి చూపించాలని రాజా వరప్రసాద్ సవాల్ విసిరారు. ప్రజాసేవ, అభివృద్ధి విషయంలో ప్రకాశ్ రాజ్‌ను విమర్శించే ముందు తన సేవలను బండ్ల గణేష్ ప్రజలకు వివరించాలని సూచించారు.

## గ్రామాలు పట్టణల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్



**పరిగి జూన్ 5 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, లో భాగంగా నిర్వహించే కార్యక్రమంలో పరిగి పట్టణ మున్సిపల్, ను అన్ని విధాల అభివృద్ధి చేసుకునేందుకు సహాయపడుతుందని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిగి పట్టణ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు 9వ వార్డు 11వ వార్డు 17వ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరి ంచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంది. పేదల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని ఆమె తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమ ంలో భాగంగా ప్రజల సమస్యలు కూడా తెలుసుకునేందుకు ఎంతో తోడ్పడుతుందని ఆమె తెలి పారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలార్లు మున్సిపల్ కమిషనర్, డిఎస్పి ఎస్సై, వివిధ శాఖల అధికా రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి

- నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు
- కౌన్సిలర్ వారాల రవీంద్ర



**పరిగి జూన్ 5 :** పరిగి పట్టణ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో మిషన్ భగీరథ నీరు వస్తున్నప్పటికీ అప్పుడప్పుడు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతున్నడంతో ముందు జాగ్రత్తగా తాగు నీటి బోరు రిపేర్ చేయించి వార్డులో నీటి సరఫరా కోసం నూతనంగా పైపు లైను వేయించిన కౌన్సిలర్ వారాల రవీంద్ర, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాకపోవడంతో వార్డు ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం నా దృష్టికి రావడం జరిగింది. అందుకే రిపేరులో ఉన్న బోరుకు మరమ్మతులు చేయించి నూతనంగా పైపులైన్ వేయించడం జరుగుతుంది అన్నారు. మిషన్ భగీరథ నీరు రాకుంటే ఈ బోరు నీరు వాడుకోవచ్చని రవింద్ర తెలిపారు. ప్రజల సమస్యను గుర్తించి ముందు జాగ్రత్తగా బోరు రిపేరు చేయించి నీటి సమస్య తంతకుండా కౌన్సిలర్ రవీంద్ర, కృషి చేయడంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

- బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి
- హైదరాబాద్ జోనల్ మేనేజర్ డా. కృష్ణవేణి మోతా




**కుల్కచర్ల జూన్ 5 :** జాతీయ షెడ్యూల్డ్ తెగల ఆర్థిక అభివృద్ధి సంస్థ ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. ఆధ్వర్యంలో, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సహకారంతో గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. హైదరాబాద్ జోనల్ మేనేజర్ డా. కృష్ణవేణి మోతా, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజల్లో పొదుపు, బ్యాంకింగ్ సేవలు, రుణ సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని గ్రామ ప్రజలకు సూచించారు. అదేవిధంగా ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను వివరించనున్నారు. అలాగే, బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా తమ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని ప్రజలను ప్రోత్సహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవ్‌పై లలిత్ మోదీ ప్రశంసలు!



2026 ఐపీఎల్ ముగిసినా 15ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ గురించి మాత్రం ఇంకా మాట్లాడుకుంటూనే ఉన్నారు. అతడు సృష్టించిన విధ్వంసం అలాంటిది మరి. ఈ సీజన్‌లో వైభవ్ అరుదైన రికార్డులు బ్రేక్ చేయడమే కాకుండా కొత్తవి సైతం నెలకొల్పాడు. దీంతో అతడిపై ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వైభవ్ ఇలాగే ఆడితే అతడు బాలీవుడ్, హాలీవుడ్ స్టార్ల కంటే ఎత్తుకు ఎదుగుతాడని అన్నారు. ఈ మేరకు రీసెంట్‌గా జాతీయ మీడియా ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. 'వైభవ్ ఆట చూసిన తర్వాత నేను ఈ మాట చెబుతున్నా, అతడు ఓ అద్భుతం! అతను ఇదే క్రమశిక్షణతో కొనసాగితే ప్రపంచంలోనే అత్యంత స్టార్‌డమ్ సంపాదిస్తాడు. ఏ హాలీవుడ్ లేదా బాలీవుడ్ స్టార్ కంటే అయినా వైభవ్ ఎంతో ఎత్తుకు ఎదుగుతాడు. ఈ ప్రపంచంలోని మెస్సీ కంటే కూడా అతను గొప్పవాడవుతాడు. అతని బ్యాటింగ్ శైలిని, ఆ కుర్రాడిలో ఉన్న డేరింగ్‌చూసిన తర్వాతే పూర్తి నమ్మకంతో నేను ఈ మాట చెబుతున్నాను. ఈ వయసులోనే అంతటి ఆత్మవిశ్వాసం ఉండడం నిజంగా ఓ మ్యాజిక్ !' అని లతిత్ మోదీ అన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ అనేది పూర్తిగా అభిమానుల సొంతం అని లలిత్ అన్నారు. అలాగే సూర్యవంశీ లాంటి అనేకమంది టాలెంటెడ్ ఆటగాళ్లు ఐపీఎల్‌తోనే ప్రపంచానికి పరిచయం అయ్యారని చెప్పారు. అంతర్జాతీయ క్రికెట్‌లో పాత విధానాలు, ఆలోచనా ధోరణిని మార్చేసిన ఘనత ఐపీఎల్‌కే దక్కుతుందని అన్నారు. 'ఐపీఎల్ ప్రారంభానికి ముందు టీమ్ఇండియా బెంచ్‌పై 20 మంది ఆటగాళ్లు ఉండేవారు. వాళ్లు 15 ఏళ్లపాటు అక్కడే కూర్చుండిపోయేవారు. కానీ ఈ రోజుల్లో ఐపీఎల్‌తో ఎందరో ప్రతిభావంతులు పుట్టుకొస్తున్నారు. వాళ్లు నేరుగా జట్టులో స్థానం దక్కించుకుంటున్నారు. ప్రస్తుతం మన దేశంలో అనేకమంది అత్యుత్తమ ప్రతిభ కలిగిన క్రికెటర్లు ఉన్నారు. అందుకే ఐపీఎల్‌లో మనకు ఫారిన్ ప్లేయర్ల అవసరం కూడా లేదు' అని లలిత్ పేర్కొన్నారు. గడిచిన 19ఏళ్లలో ఐపీఎల్‌కు ప్రజాదరణ ఏటా పెరుగుతోంది. వ్యూవర్‌షిప్, రేటింగ్స్ సీజన్– సీజన్‌కూ పెరుగుతూ వస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం కూడా కొత్త ఆటగాళ్లు రావడమే అని లలిత్ అన్నారు. 'నిస్సందేహంగా ఐపీఎల్ క్రికెట్ ఆటను మార్చేసింది. అందుకే ఈరోజు రేటింగ్స్ చూస్తున్నారు. ఆ రేటింగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయో నేను పట్టించుకోను. కానీ ప్రేక్షకులు ఇవాళ ఐపీఎల్ చూస్తున్నారంటే వాళ్లు సూర్యవంశీ కోసమో, విరాట్ కోహ్లీ కోసమో వస్తున్న వాళ్లే' అని వ్యాఖ్యానించారు. ఈ సిరీస్‌లో వైభవ్ పూర్తిగా డామినేషన్ ప్రదర్శించాడు. 16 మ్యాచ్‌ల్లో 48 యావరేజ్‌తో 776 పరుగులు బాదాడు. స్ట్రైక్ రేట్ 237.31గా నమోదు చేశాడు. 63 ఫోర్లు, 72 సిక్స్‌లు ఉన్నాయి. ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. రెండుసార్లు 90ంస్కోర్లలో ఔట్ అయ్యాడు. అయినప్పటికీ వైభవ్ ఈ సీజన్‌లో అనేక రికార్డులు బ్రేక్ చేశాడు. ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. దీంతో సహా మరో నాలుగు అవార్డులు కూడా అతడికే దక్కాయి.

# హర్మన్‌ప్రీత్ ఖాతాలో మరో వరల్డ్ రికార్డు

క్రికెట్ అంటేనే ఇండియా పేరు మార్మోగిపోతోంది. అది ఏ ఫార్మెట్ కాని.. రికార్డులు తిరగరాస్తున్నారు. భారత మెన్ క్రికెట్ జట్టుతో సమానంగా విమెన్ క్రికెట్ జట్టు కూడా పటిష్టంగానే ఉంది. ఇక భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రపంచ రికార్డు సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త చరిత్ర లిఖించారు. ఇప్పటి వరకు న్యూజిలాండ్ క్రీడాకారిణి సుజీ బేట్స్ (367 మ్యాచ్‌లు) ఆడి టాప్ ప్లేసులో ఉండగా.. ఇంగ్లండ్‌లోని టాంటన్‌లో మంగళవారం జరిగిన మూడో టీ20 మ్యాచ్ తర్వాత హర్మన్‌ప్రీత్ కౌర్ కెరీర్‌లో 368వ అంతర్జాతీయ మ్యాచ్ పూర్తి చేసుకుంది. దీంతో న్యూజిలాండ్ ప్లేయర్ పేరుతో ఉన్న రికార్డును అధిగమించారు. ఈ జాబితాలో సుజీ బేట్స్ రెండో స్థానంలో ఉండగా ఆస్ట్రేలియాకు చెందిన ఎల్లీస్ పెర్రీ (357 మ్యాచ్‌లు) మూడో స్థానంలో కొనసాగుతు న్నారు. 2009లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన 37 ఏళ్ల హర్మన్‌ప్రీత్ పంజాబ్‌కు చెందిన ఆల్‌రౌండర్. ప్రస్తుతం విమెన్ టీమిండియా జట్టు సారధిగా ఉంది. ఇప్పటివరకు 7 టెస్టులు, 164 వన్డేలు, 197 టీ20 మ్యాచ్‌లు ఆడారు. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను భారత్ 1-2 తేడాతో కోల్పోయినప్పటికీ నిర్ణయాత్మకమైన ఆఖరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ హాఫ్ సెంచరీతో రాణించడం విశేషం. 2025లో భారత జట్టుకు తొలిసారిగా మహిళల ప్రపంచకప్ అందించిన కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ అరుదైన ఖ్యాతిని సొంతం చేసుకుంది. అంతే కాదు విమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్‌కు పలు టైటిళ్లు సాధించిపెట్టిన భారత మహిళల క్రికెట్ సారధిగా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. ఇక ఆట పరంగా చూసుకుంటే కూడా కౌర్ బ్యాటింగ్, బౌలింగ్ తో పాటు కెప్టెన్సీని కూడా సమర్ధవంతంగా పోషిస్తూ ఆల్‌రౌండర్ ప్రతిభను చాటుకుంటోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ అరుదైన ఘనత సాధించడంపై సహచర క్రీడాకారులు, జట్టు ప్రధాన కోచ్ అభినందనలు తెలిపారు. మహిళల క్రికెట్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో ఆమె స్థిరత్వం, అంకితభావానికి ఈ రికార్డు నిదర్శనమని క్రీడా వర్గాలు ప్రశంసిస్తున్నాయి.



# రోహిత్, కోహ్లీ వన్డే సిరీస్ ఆడతారా..?

## ఫిట్‌నెస్‌పై కొనసాగుతున్న సస్పెన్స్



అఫ్ఘానిస్థాన్‌తో జూన్ 13 నుంచి ప్రారంభం కానున్న 3 వన్డేల సిరీస్‌లో భారత స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడతారా లేదా అనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. గాయాల కారణంగా వీరిద్దరూ దూరమవుతున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత అసిస్టెంట్ కోచ్ టెన్ డస్కటే స్పందించారు. ఫిట్‌నెస్ ప్రోటోకాల్స్ అందరికీ ఒకేలా ఉంటాయని, వైద్య బృందం నివేదిక ఆధారంగా త్వరలోనే అధికారిక నిర్ణయం ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ .. ప్రస్తుతం టెస్ట్, టీ20లకు గుడ్‌బై చెప్పి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జరిగే ప్రపంచకప్‌లో ఆడటమే లక్ష్యంగా వీరిద్దరూ అడుగులు వేస్తున్నారు. ఇక స్వదేశంలో జూన్ 13 నుంచి అఫ్ఘానిస్థాన్‌తో భారత్ వన్డే సిరీస్‌లో ఆడనుంది. మొత్తంగా మూడు వన్డే మ్యాచ్‌లు ఈ సిరీస్‌లో జరుగుతాయి. ఇందుకోసం ఎంపిక చేసిన జట్టులో చోటు దక్కించుకున్నప్పటికీ రోహిత్, కోహ్లీలు ఈ సిరీస్‌లో ఆడేది అనుమానంగా మారింది. ధర్మశాల వేదికగా తొలి వన్డే జరగనుంది. శుభమన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు ఈ సిరీస్‌లో తలపడనుంది. అయితే గాయాల కారణంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. వన్డే సిరీస్‌కు దూరమవుతారనే ప్రచారం జరుగుతోంది. దీనిపై రకరకాల వార్తలు వస్తున్నాయి. రోహిత్ దూరమయ్యాడని.. కోహ్లీ ఆడతాడా లేడా అనేది తేలాల్సి ఉందని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భారత అసిస్టెంట్ కోచ్ టెన్ డస్కటే ఈ విషయంపై అప్‌డేట్ ఇచ్చాడు. "బయట ఎలాంటి చర్చ జరిగినా అనవసరం. అధికారికంగా మేం త్వరలోనే సమాచారం ఇస్తాం. విరాట్ కోహ్లీ లేదా రోహిత్ శర్మ వంటి పెద్ద ఆటగాళ్లు సిరీస్‌లో ఆడకపోవడం బిగ్ న్యూస్ అవుతుందని తెలుసు. ఫిట్‌నెస్‌కు సంబంధించి ప్రోటోకాల్స్ అందరికీ ఒకేలా ఉంటాయి. సిరీస్ ప్రారంభానికి ఇంకొంత సమయం ఉంది. ఆలోగా మేం నిర్ణయం తీసుకుంటాం. ఫిట్‌గా ఉంటే తుది జట్టులో ఉంటారు. లేకపోతే అందుకు తగినట్టుగా మార్పులు చేసుకుంటాం. వైద్య బృందం నిర్ణయం తర్వాత.. ఆయా ఆటగాళ్ల పరిస్థితిపై అధికారికంగా స్పందిస్తాం" అని టెన్ డస్కటే చెప్పాడు. వన్డే సిరీస్ కోసం భారత జట్టు..శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గూర్నూర్ బ్రార్, హర్ష్ దూబె.

# ధోనీ లేని లోటు స్పష్టంగా తెలిసింది



ఐపీఎల్ 2026 సీజన్ లో మోస్ట్ పాపులర్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ కు తీవ్ర నిరాశే మిగిలింది. పాయింట్ల టేబుల్ లో ఎనిమిదో ప్లేస్ కే పరిమితమై ప్లే ఆఫ్స్ రేస్ నుంచి తప్పుకుంది. టోర్నమెంట్ లో సంజూ శాంసన్ లాంటి ప్లేయర్స్ సాలిడ్ పర్ఫార్మెన్స్ తో ఆశలు రేపినా, ఓవరాల్ గా 14 మ్యాచుల్లో 12 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. ఈ దారుణమైన ఫెయిల్యూర్ పై సీఎస్కే మాజీ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ లో సీరియస్ గా స్పందించాడు. సంజూ శాంసన్, అకీల్ హొసేన్, అన్షుల్ కాంబోజ్ ఎఫర్ట్స్ ను మెచ్చుకుంటూనే, మేనేజ్‌మెంట్ వేలం స్ట్రాటజీలను కంప్లీట్ గా మార్చాలని సూచించాడు. కోట్ల రూపాయలు పెట్టి తప్పుడు ప్లేయర్లను కొనడం వల్లే టీమ్ కాంబినేషన్ దెబ్బతిందని అశ్విన్ విశ్లేషించాడు. వేలం వ్యూహాలను పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పాడు. ఫైనల్ చేరిన రెండు టీమ్స్ వెంకటేష్ అయ్యర్, జేసన్ హోల్డర్ లను కేవలం రూ. 7 కోట్లకే దక్కించుకుని సక్సెస్ అయ్యాయని గుర్తు చేశాడు. ఒక్కొక్కరికి రూ. 14 కోట్లు చొప్పున భారీగా ఖర్చు పెట్టే కంటే, ఇలాంటి ఇద్దరు ప్లేయర్లను తీసుకుంటే యూత్, ఎక్స్ పీరియన్స్ పర్ఫెక్ట్ గా కుదిరేదని అభిప్రాయపడ్డాడు. సీఎస్కే ప్లేయర్స్ ఒక టీమ్ లాగా కలవలేకపోయారని, వారికి సరైన రోల్ క్లారిటీ లేకపోవడం మైనస్ అయిందని స్పష్టం చేశాడు. ఇతర టీమ్స్ కు సీజన్ స్టార్ట్ అవ్వడానికి ముందే ఇంజూరీలు అయితే, సీఎస్కే కి మాత్రం మ్యాచ్ లు మొదలయ్యాక ప్లేయర్స్ గాయపడ్డారని అశ్విన్ గుర్తు చేశాడు. ఎంత ట్రై చేసినా ఆ ఇంజూరీల ప్రెజర్ నుంచి టీమ్ కోలుకోలేకపోయిందని అన్నాడు. అలాగే మ్యాచ్ లలో ప్లేయర్ల ఇన్సర్షన్ పాయింట్లు కూడా తప్పుగా ఇచ్చారని విమర్శించాడు. డెవాల్డ్ బ్రెవిస్, శివమ్ దూబే లాంటి వాళ్లను ఫినిషర్లుగా వాడటం చూస్తే టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయాలు ఎంత ఏకపక్షంగా ఉన్నాయో అర్థమవుతోందని ఎండగట్టాడు. ఈ లోపాల వల్లే క్వాలిఫై అవ్వడం ఇంపాజిబుల్ గా మారిందని స్పష్టం చేశాడు. మరో వైపు సీఎస్కే హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేశాడు. 44 ఏళ్ల లెజెండ్ ఎంఎస్ ధోనీ గాయాల వల్ల ఈ ఐపీఎల్ 2026 సీజన్ లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. అయినప్పటికీ టీమ్ పై అతడి ఇన్ ఫ్లుయెన్స్ చాలా ఎక్కువగా ఉందని కోచ్ చెప్పాడు. గ్రౌండ్ లో ఆడకపోయినా డ్రెస్సింగ్ రూమ్ లో ఉంటూ యంగ్ ప్లేయర్లకు గైడెన్స్ ఇవ్వడంలో, టీమ్ లో కంటిన్యూటీని మెయింటైన్ చేయడంలో ధోనీ కీలక పాత్ర పోషించాడని కొనియాడాడు. అతడి ప్రెజెన్స్ ఈ ఏడాది టీమ్‌కు ఎంతో ఇంపార్టెంట్‌గా నిలిచిందని స్పష్టం చేశాడు.

# రిటైర్మెంట్ ప్రకటించిన కోన శ్రీకర్ భరత్



భారత వికెట్ కీపర్, తెలుగు తేజం కోన శ్రీకర్ భరత్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా గురువారం వెల్లడించాడు. గర్వంతో, కృతజజతా భావంతో ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. దేశం కోసం ఆడటం తన జీవితంలో లభించిన గొప్ప గౌరవమని తెలిపాడు. 'ఎంతో గర్వంతో, కృతజ్ఞతాభావంతో నేను అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నాను. దేశం తరఫున ఆడటం జీవితంలో నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. నా ఈ ప్రయాణంలో ఎంతో పట్టుదల, బలం అవసరమయ్యాయి. కానీ టెస్ట్ క్రికెట్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నా. నా కెరీర్‌కు అండగా నిలిచిన బీసీసీఐ, కోచ్‌లు, మేనేజర్లందరికీ నా ధన్యవాదాలు. అత్యున్నత స్థాయిలో ఆడటానికి గొప్ప వాతావరణాన్ని సృష్టించి, నాకు నిరంతరం మద్దతుగా నిలిచినందుకు మీ అందరికీ స్పెషల్ థ్యాంక్స్. నా సహచర ఆటగాళ్లందరికీ బిగ్ థ్యాంక్స్. మనమందరం కలిసి పంచుకున్న క్షణాలు, సాధించిన విజయాలు నా కెరీర్‌లో ఎంతో సహాయపడ్డాయి. మీరందరూ లేకపోతే నా కలను నిజం చేసుకోవడం, ఇన్నేళ్లపాటు ఈ ఆటను ఆడటం నాకు సాధ్యమయ్యేది కాదు. నా ప్రతిభను నిరూపించుకోవడానికి, గుర్తింపు తెచ్చుకోవడానికి నాకు అవకాశం కల్పించిన నా ఐపీఎల్ అరంగేట్ర కెప్టెన్ విరాట్ కోహ్లీ, టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మ, నా టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సార్‌కి ధన్యవాదాలు. భారత్–ఏ జట్టు నుంచి టీమిండియా వరకు ఆయన అందించిన గైడెన్స్ ఎప్పటికీ మరవలేనిది. మీ మద్దతుతోనే నేను భారత టెస్ట్ క్రికెటర్‌ను కాగలిగాను. యువ ఆటగాళ్లకు నా సలహా ఏంటంటే.. పెద్ద కలలు కనండి. వాటిని సాధించడానికి నిరంతరం కష్టపడండి. పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడే తత్వం, దృఢ సంకల్పం ఉంటే కలలు ఖచ్చితంగా సాకరమవుతాయి. బీసీసీఐ, టెస్ట్ క్రికెట్‌తో నా ప్రయాణం ముగిసి ఉండవచ్చు. కానీ ఈ ఆటతో నా ప్రయాణం కొనసాగుతూనే ఉంటుంది. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాణించాలని కలలు కనే తదుపరి తరానికి మార్గదర్శకత్వం. మెంటారింగ్, కోచింగ్ ఇవ్వడం ద్వారా నా వంతుగా క్రికెట్‌కు సేవ చేస్తూనే ఉంటాను.'అని కేఎస్ భరత్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌కు చెందిన 32 ఏళ్ల భరత్ తన కెరీర్‌లో 7 టెస్టులు, 10 ఐపీఎల్ మ్యాచులు ఆడాడు. ఐపీఎల్ 2024 ఛాంపియన్‌గా నిలిచిన కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. రంజీ ట్రోఫీ చరిత్రలోనే వికెట్ కీపర్–బ్యాటర్‌గా ట్రిపుల్ సెంచరీ (308 పరుగులు) చేసిన తొలి ఆటగాడిగా రికార్డ్ సాధించాడు. 2014–15 సీజన్‌లో గోవాపై ఈ రికార్డు స్కోరు నమోదు చేశాడు. ఐపీఎల్ 2021 సీజన్‌లో ఆర్‌సీబీ తరఫున ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ఆఖరి బంతికి సిక్స్ కొట్టి మ్యాచ్ గెలిపించడం అతని కెరీర్‌కే హైలైట్.



# సూర్యకుమార్ యాదవ్‌పై వేటు..

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై భారత సెలెక్టర్లు వేటు వేసినట్లు తెలుస్తోంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 గెలిచినా అతన్ని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించేందుకు అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. గతేడాదిగా సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. దాంతోనే జట్టు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుందని ఓ అధికారి మీడియాకు తెలిపారు. అప్‌కమింగ్ సిరీస్‌ల్లోనూ అతనికి చోటు దక్కే అవకాశం లేదని స్పష్టం చేశారు. 'సూర్యకుమార్ యాదవ్‌ను టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని బీసీసీఐ నిర్ణయించింది. అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్ సారథ్య బాధ్యతలు చేపడుతాడు. ఐర్లాండ్, ఇంగ్లండ్తో జరిగే టీ20 సిరీస్‌ల్లో టీమిండియాను శ్రేయస్ అయ్యర్ నడిపిస్తాడు. గతంలో సూర్యకుమార్ యాదవ్ ఆడిన నాలుగో నంబర్ స్థానంలో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌కు దిగుతాడు.

# ప్రశాంత్ నీల్ కి జూ..ఎన్టీఆర్ గ్రీటింగ్స్



ఇండియన్ సినిమా రేంజ్‌ను మార్చిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే 'డ్రాగన్' (ఐతీఘుస్త్రశీఅ)ను గుర్తుచేస్తూ ఎన్టీఆర్ పెట్టిన ఒక క్రేజీ పోస్ట్ ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. "పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్" అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (అంటే తెలుగులో గారూ అని అర్థం) అని సంబోధించడం ఇటు తెలుగు, అటు కన్నడ భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' పై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. థియేటర్లలో సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ అప్‌డేట్ ఎన్టీఆర్ అభిమానుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.


# 'పెద్ది' మేనియా

## 'బుక్ మై షో'లో గంటకు 40వేల టికెట్స్ బుక్




ప్రస్తుతం సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా కనిపిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకొని హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన విషయం తెలిసిందే. రిలీజ్‌కు ముందు నుంచే టికెట్ బుకింగ్స్‌లో జోరు చూపిన చిత్రం విడుదల అనంతరం కూడా అదే కొనసాగిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో'లో 'పెద్ది'కు గంటకు 40వేల టికెట్స్ బుక్ అవుతున్నాయి. 2023లో బుక్‌మై షో ప్రవేశపెట్టిన 'అవర్లీ ట్రెండింగ్' ఫీచర్ తర్వాత.. ఈ 40 వేల మార్క్‌ను దాటిన చిత్రాల జాబితాలో ఇప్పటివరకు మూడు సినిమాలు మాత్రమే ఉన్నాయి. కల్కి 2898 ఏడీ, సలార్, పుష్ప తర్వాత స్థానంలో 'పెద్ది' నిలిచింది. మొదటిరోజే ఈ మార్క్‌ను చేరుకొని రికార్డు సృష్టించింది. కర్ణాటకలో జరిగిన ప్రీమియర్ షోల ద్వారా 'పెద్ది' భారీ వసూళ్లను సాధించి, టాలీవుడ్‌లోని పలు అగ్రహీరోల చిత్రాల రికార్డులను తిరగరాసింది. ప్రీమియర్స్‌లో రూ.3.2 కోట్లు వసూలు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. దీంతో అక్కడ ప్రీమియర్ కలెక్షన్స్ సాధించిన మొదటి తెలుగు సినిమాగా నిలిచింది. గతంలో విడుదలైన 'ఓజీ' (రూ.2.72 కోట్లు), 'రాజా సాబ్' (రూ.2.61 కోట్లు), పుష్ప 2 (రూ.2.55 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్‌గా నిలిచాయి. ముఖ్యంగా 'చికిరి చికిరి' పాట విడుదలైన రెండు వారాలకే 10 కోట్లకు పైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే, ఈ పాట లిరిక్స్‌లో 'సరుకూ సామాన్లు' అనే పదంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో టీమ్ ఈ పదాన్ని మార్చినట్లు తెలుస్తోంది. థియేటర్‌లలో దీనికి బదులుగా 'సొగసు సింగారం' అని చేర్చారని నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఏఆర్ రెహమాన్ సంగీతం హైలైట్‌గా నిలిచింది

# చరణ్ తప్ప ఎవరు న్యాయం చేయలేరేమో



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పాన్ ఇండియా మూవీ పెద్ది థియేటర్స్ లో సందడి చేస్తోంది. రిలీజ్ కు ముందు వరకు సినిమా కథ, బుచ్చిబాబు సనా దర్శకత్వం, స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ వంటి విషయాలపై చర్చ జరిగినా.. సినిమా చూసిన తర్వాత ఎక్కువ మంది మాట్లాడుకుంటున్న విషయం మాత్రం రామ్ చరణ్ నటన గురించే. పెద్దిలో రామ్ చరణ్ కేవలం హీరోగా కనిపించలేదు.. పాత్రలో జీవించేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమా మొత్తం ఆయన తన పాత్రలో పూర్తిగా ఒదిగిపోయిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా సినిమాలోని పాత్ర కోసం ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్ పై పెద్ద ఎత్తున ప్రశంసలు వస్తున్నాయి. చరణ్ మల్టీపుల్ యాంగిల్స్ లో కనిపించారని ప్రేక్షకులు చెబుతున్నారు.

కూలీగా కనిపించే సన్నివేశాల నుంచి స్పోర్ట్స్ ప్లేయర్ రోల్ వరకు ఆయన చూపించిన వేరియేషన్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచిందనే అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా కుస్తీ బ్యాక్ డ్రాప్ లో వచ్చే సీన్స్ కోసం ఆయన హార్డ్ వర్క్ స్క్రీన్ పై క్లియర్ గా కనిపిస్తోందని అంటున్నారు. నిజానికి స్పోర్ట్స్ డ్రామాల్లో బాడీ చేంజ్ కు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆ విషయంలో రామ్ చరణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం లుక్ మార్చుకోవడమే కాకుండా, పాత్రకు అవసరమైన ఎక్స్ప్రెషన్స్, వాకింగ్ స్టైల్, మాట్లాడే తీరు వంటి అంశాల్లోనూ భిన్నంగా కనిపించారని ప్రేక్షకులు పేర్కొంటున్నారు. అందుకే ఆ రోల్ నుమరో హీరో చేస్తే ఇదే ఎఫెక్ట్ వచ్చేదా అనే చర్చ సాగుతోంది. ఎమోషనల్ సీన్స్ లో చరణ్ యాక్టింగ్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. యాక్షన్, స్పోర్ట్స్ సీన్స్ లో తన పవర్ ను చూపించిన ఆయన.. ఎమోషనల్ సీన్స్ లోనూ బాధను నేచురల్ గా వ్యక్తపరిచారట.

ముఖ్యంగా క్లైమాక్స్ లో ఆయన యాక్టింగ్ ప్రేక్షకులను ఫిదా చేస్తోంది. కమర్షియల్ హీరోగా ఇప్పటికే మంచి గుర్తింపు ఉన్న రామ్ చరణ్.. ఇలాంటి కథను నమ్మి చేయడం గ్రేట్ అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మాస్ ఎలిమెంట్స్ కు మాత్రమే పరిమితం కాకుండా, రోల్ కు ఇంపార్టెన్స్ ఉన్న కథను ఎంచుకోవడం ఆయన కెరీర్ లో కీలక నిర్ణయంగా మారవచ్చని సినీ ఎక్స్పర్ట్స్ భావిస్తున్నారు. అలా పెద్దిని చాలామంది చరణ్ వన్ మ్యాన్ షోగా చెబుతున్నారు. డ్యాన్సులు, యాక్షన్ సీన్స్, స్పోర్ట్స్ ఎపిసోడ్స్, ఎమోషనల్ మూమెంట్స్.. ఇలా ప్రతి విషయంలో కూడా ఆయన తన ముద్ర వేసినట్లు ప్రేక్షకుల రెస్పాన్స్ చెబుతోంది.

# దురంధర్ సరికొత్త రికార్డులు

## మూవీ విజయంపై అంబానీ హర్షం





బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా జియో స్టూడియోస్ నిర్మించిన 'ధురంధర్' ఫ్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం సాధించిన అసాధారణ విజయంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ హర్షం వ్యక్తంచేశారు. జియో స్టూడియోస్ సాధించిన విజయాలను అభినందిస్తూ లేఖ రాశారు. 2024లో 'స్త్రీ 2', 2025లో 'ధురంధర్', 2026లో 'ధురంధర్: ది రివెంజ్' చిత్రాలతో జియో స్టూడియోస్ వరుసగా మూడేళ్లపాటు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలను అందించి ఒక అరుదైన మైలురాయిని అందుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జియో స్టూడియోస్ విడుదల చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్స్ 'ధురంధర్', 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ కలెక్షన్లలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణలో సరికొత్త బెంచ్‌మార్క్‌లను క్రియేట్ చేశాయి' అని లేఖలో పేర్కొన్నారు. ఈ సిరీస్‌లో వచ్చిన మొదటి భాగం, భారతీయ సినిమా చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచి సరికొత్త రికార్డు సృష్టించిందని ముకేశ్ అంబానీ తెలిపారు. థియేటర్లలో 15 వారాల పాటు హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించాయన్నారు. ఆ తర్వాత భారీ అంచనాల మధ్య విడుదలైన రెండో భాగం.. మొదటి సినిమా నెలకొల్పిన రికార్డులన్నింటినీ బద్దలు కొట్టిందని తెలిపారు. ఇది తిరుగులేని విజయమని వ్యాఖ్యానించారు. ఈ సినిమాలు రూ.3000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి.. మొత్తం దేశ థియేట్రికల్ ఆదాయంలో 40శాతం వాటాను దక్కించుకున్నాయని ప్రశంసించారు.

----



# 10 రోజుల్లో 4 షూట్స్.. కాజల్ అగర్వాల్ గ్లామర్ కు ఫ్యాన్స్ ఫిదా!

చందమామ కాజల్ అగర్వాల్ సోషల్ మీడియాలో ఒక్కసారిగా స్పీడ్ పెంచేసింది. గత వారం పది రోజుల్లోనే బ్యాక్ టు బ్యాక్ నాలుగు గ్లామరస్ ఫోటోషూట్స్ షేర్ చేసి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. తన నడుము వంపులతో, హాట్ లుక్స్‌తో పిచ్చెక్కిస్తూ తనకున్న 26 మిలియన్ల ఫాలోవర్స్‌కు ఫుల్ విజువల్ ట్రీట్ ఇస్తోంది. కాజల్‌లో ఈ రేంజ్ గ్లామర్ డోస్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా ఫిదా అయిపోతున్నారు. జూన్‌లో 41వ వసంతంలోకి అడుగుపెడుతున్నా, ఈమె అందం ఏమాత్రం తగ్గలేదంటూ ఫ్యాన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ ఈ మధ్యకాలంలో వరుసగా ఫోటోషూట్లు వదలడం వెనుక ఒక స్ట్రాటజీ ఉందనే టాక్ ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తోంది. ఇక తాను గ్లామర్ రోల్స్ చేయడానికి ఇప్పటికీ రెడీగానే ఉన్నాననే హింట్ ఆమె మేకర్స్‌కు ఇస్తున్నట్లు అర్థమవుతోంది. ఇక సీనియర్ స్టార్ హీరోల సరసన నటించడానికి తను పర్ఫెక్ట్ ఛాయిస్ అని నిరూపించుకోవడానికే చందమామ ఈ రేంజ్ స్పైసీ లుక్స్‌తో రెచ్చిపోతోందని ఫిలింనగర్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది.నిజానికి 2016లోనే కాజల్ కెరీర్ టాలీవుడ్‌లో కాస్త నెమ్మదించింది. ఆ సమయంలో 'జనతా గ్యారేజ్'లో ఐటమ్ సాంగ్, 'బ్రహ్మోత్సవం'లో చిన్న రోల్స్ చేసింది. కానీ, పవన్ కల్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్' ఆమెకు బ్రేక్ ఇవ్వగా.. ఆ తర్వాత చిరంజీవి రీఎంట్రీ మూవీ 'ఖైదీ నెంబర్ 150'లో హీరోయిన్ కొరత వల్ల కాజల్‌కు మంచి ఛాన్స్ దక్కింది. ఇక ఆ తర్వాత కొన్ని సినిమాలు చేసినప్పటికీ, స్టార్ హీరోల ప్రాజెక్టులు మాత్రం ఆమెకు పెద్దగా దక్కలేదు. ప్రస్తుతం షాప్ ఓపెనింగ్స్, బ్రాండ్ ప్రమోషన్స్‌తోనే ఆమె ఎక్కువగా బిజీగా ఉంటోంది.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com